



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

సోమవారం 01 డిసెంబర్ 2025


## గూడూరుపాడు సర్పంచ్ అభ్యర్థిగా
# నామినేషన్ దాఖలు

- గ్రామాభివృద్ధికి యువ మహిళ ముందడుగు ఖమ్మం రూరల్ మండలం



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:-**
ఖమ్మం రూరల్ మండల పరిధిలోని గ్రామ అభివృద్ధి దిశగా ఒక మహిళ దృఢ సంకల్పంతో ముందుకు రావడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. గూడూరు పాడు గ్రామానికి చెందిన యువ మహిళా జనరల్ రిజర్వు స్థానం లో బీసీ (యాదవ కులానికి ) చెందిన సిపిఎం

2లో

## విశ్వహిందూ పరిషత్ ఖమ్మం ఆధ్వర్యంలో గీతా జయంతి
### సందర్భంగా భగవద్గీత 700 శ్లోకాల పారాయణం





**ఖమ్మం (సూర్య బ్యూరో):** విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో గీత జయంతి సందర్భ గా ఖమ్మం నగరంలో నర్తకి సినిమా హాల్ పక్కన ఉన్న శ్రీ మురళీకృష్ణ మందిరంలో భగవద్గీత 700 శ్లోకాల సామూహిక పారాయణం విజయవంతంగా జరిగింది . కనీవినీ రీతిలో ఈ పారాయణంలో 1200 మంది ఏకకంఠంతో మూడు గంటలసేపు కూ ర్చొని 700 శ్లోకాలు పారాయణం చేయడం చాలా బృహత్తకరంగా

2లో

## మాంగ్యా తండా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌గా మాలోత్ భార్గవి ఏకగ్రీవం



2లో

## మార్కెట్ లోకి సేఫ్ ఆన్ పవర్ ప్యూరీ ఫైర్




**ఖమ్మం,సూర్య మేజర్ న్యూస్ :::**
ఆధునిక విద్యుత్ భద్రతా సాంకేతికతతో రూపొందించిన సేఫ్ ఆన్ పవర్ ప్యూరీఫైర్ కొత్తగా మార్కెట్లోకి ప్రవేశించింది. ఈ సందర్భంగా ఆదివారం ఖమ్మం గోరిల్లా పార్క్‌లో నిర్వహించిన ప్రారంభోత్సవం, అవగాహన సమావేశంలో ఉత్పత్తి యొక్క ప్రత్యేక ప్రయోజనాలను కంపెనీ ప్రతినిధులు ప్రజలకు వివరించారు. సేఫ్ ఆన్ పవర్

2లో

# ప్రభుత్వం గుర్తింపు నిచ్చేంత వరకు పోరాటం

-ఆర్ఎంపీలు ప్రాథమిక వైద్యం మాత్రమే చేయాలి

-గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు



**ఖమ్మం సూర్య వైద్య విభాగం న్యూస్**
ఖమ్మం నవంబర్30:నిత్యం గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తింపు ఇచ్చేంతవరకు పోరాటం ఆగదని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఉమ్మడి ప్రభుత్వం గుర్తింపు ఇచ్చేంతవరకు పోరాటం ఆగదనిఖమ్మం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం ఖమ్మం పట్టణంలోని జిల్లా కార్యాలయంలో

3లో

# గూడూరుపాడు సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు

మొదటిపేజీ తరువాయి

బలపర్చిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండి సీతమ్మ అమ్మరాజు గ్రామ సర్పంచ్ పదవికి నామినేషన్ వేస్తూ గ్రామ సేవకు తనను అంకితం చేసుకుంటానని ఆమె ప్రకటించడం గ్రామంలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. గ్రామ నాయకులు ఆధ్వర్యంలో నాయకులు పెద్ద ఎత్తున నామినేషన్ వేసేందుకు గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై శుభాకాంక్షలు తెలుపుతూ తమ మద్దతు ప్రకటించారు.

నామినేషన్ అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు తాను పూర్తి స్థాయి కృషి చేస్తానని, గ్రామ ప్రజలు అవకాశం ఇస్తే ప్రాథమిక సౌకర్యాల నుంచి అభివృద్ధి పనుల వరకు ప్రతి అంశాన్నీ ప్రాధాన్యంగా చేపడతానని హామీ ఇచ్చారు. గ్రామంలోని రహదారులు, తాగునీటి సమస్యలు, విద్యుత్ సరఫరా, మహిళల స్వయం ఉపాధి అవకాశాలు, యువత కోసం అభివృద్ధి కార్యక్రమాలుఇలాంటి ప్రతి అంశాన్ని పట్టించుకుని గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి తాను కట్టుబడి ఉన్నట్లు తెలిపింది.గ్రామం తన కుటుంబంలా భావించి సేవ చేయడం తన ధ్యేయమని ఆమె స్పష్టం చేస్తూ, ప్రజలతో కలిసి గ్రామాభివృద్ధికి కృషి చేయడం తన జీవితంలో ఒక గొప్ప బాధ్యతగా భావిస్తున్నానని పేర్కొన్నారు. బండి సీతమ్మ అమ్మరాజు ముందుకు రావడం ద్వారా మహిళల భాగస్వామ్యం పెరగడం గ్రామ ప్రజాస్వామ్యానికి, గ్రామీణ అభివృద్ధికి శుభ సంకేతమని గ్రామ పెద్దలు, స్థానిక మహిళలు అభిప్రాయపడ్డారు. నామినేషన్ రోజు గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నేతలు అల్లిక వెంకటేశ్వరావు మంకెన నాగేశ్వరరావు బండి అమ్మరాజు యాదవ్ పాల్గొనడం జరిగింది. గ్రామ ప్రజల్లో ఎన్నికల పట్ల మరింత ఆసక్తిని రేకెత్తించగా, మహిళా నాయకత్వాన్ని స్వాగతిస్తున్నట్లు గ్రామస్థులు తెలియజేశారు.

# మార్కెట్ లోకి సేఫ్ ఆన్ పవర్ ఫ్యూరీ ఫైర్

మొదటిపేజీ తరువాయి

ఫ్యూరీఫైర్‌లో ఉన్న ప్రధాన ప్రత్యేకతలను పరిశీలించినట్లయితే షాక్ ప్రూఫ్ టెక్నాలజీ, ఫైర్ ప్రూఫ్ ప్రొటెక్షన్, సర్జ్ అండ్ స్పైక్ వోల్టేజ్ ప్రొటెక్షన్, ఓవర్లోడ్ ప్రొటెక్షన్, వోల్టేజ్ స్టెబిలైజేషన్ టెక్నాలజీ గురించి ఈ కార్యక్రమంలో వివరణాత్మకంగా వివరించారు.అత్యంత ఆకర్షణీయమైన అంశం ఏమిటంటే, కార్యక్రమంలో లైవ్ డెమోన్స్ట్రేషన్ కూడా నిర్వహించారు.

లైవ్ పవర్ ఉన్న వైర్‌ను ప్రజలు నేరుగా తాకినప్పటికీ ఏ మాత్రం విద్యుత్ షాక్ రాకుండా ఉండటం చూసి అందరూ ఆశ్చర్య పోయారు. ఇదే విధంగా, ఫైర్ ప్రూఫ్, షార్ట్ సర్క్యూట్ రక్షణ టెక్నాలజీ లను పరీక్షించి చూపించారు. ఫేజ్, న్యూట్రల్ వైర్లను ఒకేసారి తాకగానే యంత్రం వెంటనే పవర్‌ను కట్ చేసి ప్రమాదాన్ని నివారించడం ప్రజలను ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో కంపెనీ ఛానల్ పార్ట్నర్స్ ప్రసాద్, పి. శ్రీనివాసరావు, వి. మల్లికార్జునరావు, పి. అశోక్ కుమార్, పి. దుర్గా రావు, సి హెచ్. లెనిన్, ఏ. పానకాల రావు పాల్గొన్నారు. ఖమ్మం ప్రజలకు సేఫ్ ఆన్ పవర్ ఫ్యూరీఫైర్ ఇచ్చే 360ళీ విద్యుత్ రక్షణ గురించి వారు వివరించి, ప్రతి ఇంటికి, ప్రతి షాపుకు, ప్రతి పరిశ్రమకు ఈ పరికరం తప్పనిసరిగా అవసరమని తెలియజేశారు.సంస్థ ప్రతిని ధులు మాట్లాడుతూ సేఫ్ ఆన్ పవర్ ఫ్యూరీఫైర్ సంవత్సను 2012 లో స్థాపించి ప్రపంచ వ్యాప్త పేటెంట్ పొందిన, దేశంలోనే ఏకైక అత్యాధ ునిక విద్యుత్ భద్రతా పరికరం అని, ఇది విద్యుత్ ప్రమాదాలు, అగ్నిప్రమాదాలు, ఓవర్లోడ్ సమస్యలను పూర్తిగా నివారించడానికి రూపొందించబడిందని తెలిపారు. అంతేకాకుండా ప్రముఖ కంపెనీలైన టాటా బిర్లా కంపెనీలు ఈ పరికరాన్ని ఉపయోగిస్తున్నాయి అని తెలిపారు.

# రాజారం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థినిగా మందుల అరుణ

## - మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి దయాకర్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిక



**తిరుమలాయపాలెం : సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని రాజారం గ్రామానికి చెందిన మహిళా నాయకురాలు మందుల అరుణ ఆదివారం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తుంబూరు దయాకర్ రెడ్డి ఆమెకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వెంటనే రాజారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థినిగా మందుల అరుణను ప్రకటిస్తున్నట్లు దయాకర్ రెడ్డి వెల్లడించారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేయడానికి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి అరుణ కృషి చేయాలని దయాకర్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రంగాపురం వీరన్న, సామా శ్రీనివాస్ రెడ్డి, గుండాల మల్లయ్య, సామా నర్సిరెడ్డి, పేర్ల నాగయ్య, సామా రాజిరెడ్డి, హనుమంత రెడ్డి, మందుల చిరంజీవి, మందుల నాగయ్య, మందుల యల్లయ్య, మెట్టు మంగయ్య, మెట్టు వెంకన్న, గుండాల లింగయ్య, సామా శ్రీనివాస్ రెడ్డి, పేర్ల గంగయ్య, ఏనుగు చంద్రారెడ్డి, సామా మధుసూధన్ రెడ్డి, మందుల అశోక్, సామా చెన్నారెడ్డి, మెట్టు రవి, గుండాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

వినియోగదారుల హక్కుల పరిరక్షణకు సంబంధించిన జాతీయ సమ్మేళనం డిసెంబర్ 6వతేదీన విజయవాడలో జరుగుతుంది.అడ్వకేట్స్ అసోసియేషన్ ఫర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అండ్ అవేర్ నెస్ (ఆస్రా) ఆధ్వర్యంలో వినియోగదారుల హక్కుల పరిరక్షణ సంస్థ ఏర్పాటు చేస్తున్న జాతీయ స్థాయి 7వ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా కోరుతూ ఎంపీ రవిచంద్రను ఆహ్వానించారు.ఆస్రా జాతీయ కోశాధికారి శ్రీధన్య ఆదివారం సాయంత్రం ఎంపీ రవిచంద్రను బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో కలిసి సమ్మేళనానికి సంబంధించిన బ్రోచర్ ను ఆవిష్కరింపజేశారు. వినియోగదారుల్లో మరింత అవగాహన పెంపొందించడం, చైతన్యం పాదుగొల్పడం,హక్కుల పరిరక్షణకు తాము పదేళ్లుగా కృషి చేస్తున్నట్లు శ్రీధన్య ఎంపీ రవిచంద్రకు ఈ సందర్భంగా వివరించారు.విజయవాడ బెంజ్ సర్కిల్ సమీపాన ఉన్న సంయుక్త వేదికలో జరిగే ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా కోరుతూ ఎంపీ రవిచంద్రను ఆమె ఆహ్వానించగా, సానుకూలంగా స్పందించారు.




# ప్రభుత్వం గుర్తింపు నిచ్చేంత వరకు పోరాటం



మొదటిపేజీ తరువాయి

జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చట్ట పరిధిలో ప్రాథమిక వైద్యం మాత్రమే చేస్తున్నామని అలాంటి తమకు ఫస్ట్ ఎయిడ్ మాత్రమే చేసుకునేందుకు చట్టబద్ధత కల్పించాలని కోరారు. ఐదు నుండి పది సంవత్సరాల వరకు ఏదైనా క్వాలిఫై డాక్టర్ దగ్గర కాంపౌండర్ గా ఎంతో కష్టపడి వైద్యం నేర్చుకుని నిత్యం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి రాత్రి అనక పగలు అనక వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీలు ప్రభుత్వం అందించే ప్రభుత్వ ఆరోగ్య సేవలలో కూడా భాగం పంచుకు ంటున్నారన్నారు. రాష్ట్రస్థాయిలో ఉన్న గ్రామీణ వైద్యుల సంఘాలన్నిటితో కలిపి ప్రభుత్వం గుర్తింపు ఇచ్చేంతవరకు పోరాటం చేయడానికి సిద్ధమ వుతున్నామన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం గతంలో ఇచ్చిన జీవోలను అమలు చేసి ప్రాథమిక వైద్యం చేసే విధంగా గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతారావు వెంకటాచారి, జిల్లా ఉపాధ్యక్షులు నారపోగు సుదర్శన్,ఐ వెంకటేశ్వర్లు, భాస్కర్,శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్ ఖమ్మం ఆధ్వర్యంలో గీతా జయంతి సందర్భంగా భగవద్గీత 700 శ్లోకాల పారాయణం



మొదటిపేజీ తరువాయి

జరిగింది . ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నల్గొండ జిల్లా నుంచి కూడా చాలామంది విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు కృష్ణ భక్తులు హిందూ ధార్మిక సంఘాల కార్యకర్తలు ఎంతోమంది పాల్గొని ఈ పారాయణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు . ఈ కార్యక్రమంలో మురళీ కృష్ణ మందిరం చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి , ఆలయ కమిటీ సభ్యులు విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు బోనాల రామకృష్ణ , ధర్మ ప్రసార్ రాణా ప్రతాప్ , సత్సంగ్ ప్రముఖ వనం కిషన్ రావు , కోశాధికారి పసుమర్తి రవి , పరిషత్తు కార్యదర్శి , విభాగ కార్యదర్శి , జిల్లా సంఘటన కార్యదర్శి , ఉపాధ్యక్షులు , గోశాల జిల్లా ప్రముఖ , దుర్గా వాహిని మాతృ శక్తి , మహిళా కార్యదర్శులు , సత్య సాయిబాబా నిస్వార్థ సేవకులు , తిరుమల తిరుపతి సేవకులు , స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు .

# మాంగ్యా తండా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా మాలోత్ భార్గవి ఏకగ్రీవం.

**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**

మాలోత్ భార్గవిని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.. ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డ మాలోత్ భార్గవిని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఫోన్ లో అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ పంచాయతీ ఎన్నికల ఇన్చార్జి వర్యులు పైడిపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.. ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డ సర్పంచ్ మాలోత్ భార్గవిని రాష్ట్ర యువజన నాయకులు డాక్టర్ శ్రీ తుమ్మల యుగంధర్ క్యాంపు కార్యాలయంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు మాలోత్ బాల్ సింగ్ , బాధవత్ గోప,బానోత్ కిషన్, భూక్యా భీమా,అంగోత్ వెంకన్న, భానోత్ భాస్కర్,భూక్యా రమేష్ తదితరులు పాల్గొన్నారు..

# మధిర నియోజకవర్గంలో ఐదు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం

**– మధిర మండలం సిద్ధినేనిగూడెం, బోనకల్లు మండలం కలకోట, చింతకాని మండలం రేపల్లెవాడ, రాఘవపురం గ్రామపంచాయతీలు ఏకగ్రీవం**




**మధిర ఆర్సి ఇంచార్జ్/ సూర్య మేజర్ న్యూస్** జరగబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలకు మధిర నియోజకవర్గంలో నాలుగు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. మధిర మండలం సిద్ధినేనిగూడెం, బోనకల్లు మండలం కలకోట, చింతకాని మండలం రేపల్లెవాడ, రాఘవపురం, ఎర్రుపాలెం మండలం జమలాపురం గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. రాఘవపురం గ్రామపంచాయతీ ని సిపిఐ పార్టీ మద్దతు దారులు ఏకగ్రీవం చేసుకోగా, సిద్ధినేని గూడెం కలకోట రేపల్లెవాడ గ్రామపంచాయతీలను అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు దక్కించుకున్నారు. మధిర మండలం సిద్ధినేని గూడెం గ్రామపంచాయతీ మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ సొంత గ్రామం. ఆ గ్రామ పంచాయతీ ఎస్సీ మహిళకు రిజర్వ్ అయింది. దీంతో సూరంశెట్టి కిషోర్ అన్ని రాజకీయ పార్టీలతో మాట్లాడి ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వేల్పుల వెంకట రావమ్మ సర్పంచ్ గా ఏకగ్రీవం అయ్యేందుకు కృషి చేశారు. బోనకల్ మండలం కలకోట గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి కిషోర్ సతీమణి పైడిపల్లి అనిత ఏకగ్రీవంగా అయ్యారు. జిల్లా కాంగ్రెస్




నాయకులు ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు మడుపల్లి భాస్కర్ కోడలు మడుపల్లి అంబిక చింతకాని మండలం రేపల్లెవాడ గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాఘవా పురం సర్పంచ్ గా కాంపెల్లి కోట మ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎర్రుపాలెం మండలంలో జమలాపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు తుళ్లూరు కోటేశ్వరావు భార్య శ్రీమతి నిర్మల కుమారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.తొలి విడతలో నియోజకవర్గంలో ఎర్రుపాలెం, మధిర, బోనకల్, చింతకాని మండలాల్లో ఎన్నికలు



జరుగుతున్నాయి. గ్రామపంచాయతీ ఎన్నికల్లో నామినే షన్ దాఖలు దాఖలు చేసే సమయం శనివారం ముగిసింది. దీంతో ఆయా గ్రామపంచాయతీలకు ఒకే ఒక్క నామినేషన్ దాఖలు కావడంతో వారు ఏకగ్రీవం అయ్యారు. వీటిని ఏకగ్రీవమైనట్లు అధికారులు ప్రకటించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్న మధిర నియోజకవర్గంలో తొలి విడతలో జరిగిన ఎన్నికల్లో ఐదు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం కావడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు హర్షధికేతాలు వ్యక్తం చేస్తున్నారు. నామినేషన్లు ఉపసంహరణ అనంతరం మరికొన్ని గ్రామపంచాయతీలు కూడా ఏకగ్రీవం అయ్యే అవకాశం ఉన్నట్లు కాంగ్రెస్ శ్రేణులు చెప్పుకుంటున్నారు.

# యంగల సేవలు ఆర్టీసీ ప్రయాణికులకు ఆదర్శనీయం

**–నూతన బస్టాండ్ పరిశుభ్రతకు కంట్రోలర్ యంగల వెంకటేశ్వర్లు కృషి**
**విధి నిర్వహణలో ఘనాపాటి**



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ నవంబర్ 30 :** రోజులు గడవాలి వేతనం తీసుకోవాలి అనే ఆలోచనతో పని చేసే ప్రభుత్వ ఉద్యోగులు ఉన్న ఈ రోజుల్లో తీసుకొనే ప్రభుత్వ వేతనం కోసం అంకిత భావంతో పనిచేసే ఉద్యోగులు సమాజంలో చాలా అరుదుగా కనిపిస్తున్నారు ప్రస్తుతం కల్లూరు ఆర్ టి సి బస్ స్టేషన్ లో అలాంటి ఉద్యోగి విధులు నిర్వహిస్తున్నాడు బస్ స్టేషన్ లో కంట్రోలర్ గా విధులు నిర్వహిస్తున్న యంగల వెంకటేశ్వర్లు అను నిత్యం బస్ స్టేషన్ లో ఏదో ఒక అభివృద్ధి పనులు చేస్తూ సంస్థ ఉన్నత అధికారులు ప్రయాణికుల మన్నలను పొందుతున్నారు ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు బస్ స్టేషన్ లో గుంతలు ఏర్పడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి శనివారం బస్ స్టేషన్ లో ఏర్పడ్డ గుంతలను పూడ్చి ప్రయాణికుల కష్టాలను తీర్చాడు విధి నిర్వహణలో సేవాభావం క్రమశి క్షణతో ప్రయాణికుల ప్రశంసలు అందుకుం టున్నారు బస్టాండ్ ప్రాంగణాన్ని ఎప్పటి కప్పుడు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ఏ చిన్న సమస్య ఎదురైనా వెంటనే పై అధికారులకు తెలియజేస్తూ తన పరిధిలో చేయవలసిన పనులను ఆలస్యం లేకుండా పూర్తిచేస్తున్నారు ప్రయాణికులకు అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకున్నందుకు యంగల వెంకటేశ్వర్లను ప్రయాణికులు అభినందిస్తున్నారు బస్టాండ్ నిర్వహణలో ఆయన చూపుతున్న చొరవ సేవాభావం పలువురి ప్రశంసలు పొందుతోంది.

# సాంబశివరావు సేవలు మరువలేనివి



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

మాజీ మంత్రివర్యులు దివంగత నేత రా రెడ్డి వెంకటరెడ్డి గారి ప్రధాన శిష్యుడు, ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ యువజన అధ్యక్షులు, ప్రముఖ పత్రిక విలేఖరి ముక్తి సాంబశివరావు ఇటీవల హార్ట్ ఎటాక్ తో మరణించారు. ఈరోజు జరిగిన దశదినకర్మ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మల్లి బాబు యాదవ్ పాల్గొని సాంబశివరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన అనంతరం మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ సాంబశివరావు గారి మరణం వ్యక్తిగతంగా నాకు తీరని లోటని, పీసా లాంటి చట్టాలపై ఎంతో అవగాహన కలిగిన వ్యక్తి అని, వారు కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివని, వివిధ పత్రికలలో విలేకరిగా పని చేస్తూ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన వ్యక్తి అని, అలాంటి వ్యక్తి లేకపోవడం, గుండె వ్యాధితో మరణించడం చాలా దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో హార్ట్ ఎటాక్ తో చిన్న పెద్ద తేడా లేకుండా అనేకమంది మరణిస్తున్నారని, ముఖ్యంగా యువకులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, సాధ్యమైనంతవరకు ఇంటి ఆహారాన్ని స్వీకరించాలని, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వలన ఇలాంటి అకస్మాత్తు మరణాలకు దూరంగా ఉండవచ్చు అని వైద్యులు సూచిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీఎంపీటీసీ జగన్నాథ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్, తోటకూరి శివయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, గుజ్జర్లపూడి రాంబాబు దమ్మాలపాటి సత్యం, రాందాసు సుమన్ సీతారాములు బావ్ సింగ్, బాదావత్ నాగరాజు, సరిరా%శీ% తదితరులు పాల్గొన్నారు

# నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించిన అడిషనల్ డీసీపీ లా & అర్డర్




**ఖమ్మం (సూర్య బ్యూరో):** గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ కేంద్రా లను అదనపు డిసిపి (లా& అర్డర్) ప్రసాద్ రావు సందర్శి ంచారు. నేలకొండపల్లి, ముజ్జి గూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. నామినేషన్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తుతో నిశితంగా పర్యవేక్షించాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పకుండా పాటించాలని విజ్ఞప్తి చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా రద్దు

**– జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**ఖమ్మం (సూర్య బ్యూరో):** స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా, ఎన్నికల విధుల్లో జిల్లా అధికారులు, సిబ్బంది నిమగ్నమైనందున ఎన్నికల ప్రక్రియ ముగిసేవరకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి (గ్రీవెన్స్ డే) కార్యక్ర మాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్నికలు నిర్వహణలో భాగంగా ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికముగా రద్దు చేయడం జరిగిందని, ఇట్టి విషయాన్ని ప్రజలు గమనించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# షుగర్ ఫ్యాక్టరీలో చెరకు క్రషింగ్ ప్రారంభం



**కల్లూరు సూర్య న్యూస్ నవంబర్ 30 :** కల్లూరు కాకతీయ షుగర్ ఫ్యాక్టరీ లో చెరుకు క్రషింగును ఫ్యాక్టరీ వైస్ ప్రెసిడెంట్ చల్లగుళ్ళ నాగేశ్వరరావు, రఘునాథ్ బాబులు ఆదివారం ప్రారంభించారు తొలుత ఫ్యాక్టరీలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం రైతులు కార్మికులు సమక్షంలో చెరకు గడలను మిషనరీలలో వేసి క్రషింగ్ ప్రారంభించారు ఈ సందర్భంగావైస్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు సివిల్ ఇంజనీర్ రఘునాథ్ బాబు మాట్లాడుతూ రైతులను ఫ్యాక్టరీ అన్ని విధాల ఆదుకుంటూ రాయితీలిస్తూ రుణాలు మంజూరు చేస్తుందని అన్నారు ఈ ఏడాది సిజన్లో తమ షుగర్ ఫ్యాక్టరీ పరిధిలో కేవలం రూ 25 వేల టన్నులు చెరకు క్రసింగ్ చేయనున్నట్లు తెలిపారు రైతులందరూ చెరుకు సాగు పై దృష్టి సారించి ఫ్యాక్టరీ అభివృద్ధికి సహకరించాలని రైతులను వారు కోరారు చెరకు టన్నుకు మద్దతుధర రూ 3,500 రూపాయలుచెల్లించనున్నట్లు తెలిపారు రైతులు సకాలంలో చెరకు నరికి ఫ్యాక్టరికి తరలించాలనికోరారు.ఈ కార్యక్రమంలో కేన్ అడ్వైజర్ నరసింహమూర్తి పర్సనల్ మేనేజర్ కుమార్ అకౌంటెడ్ శ్రీనివాసరావు చంద్ర పలువురు ఫ్యాక్టరీ కార్మికులు సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# నువ్వా...... నేనా

## - రసవత్తరంగా పేరువంచ రాజకీయం
## - వాసు వర్సెస్ వెంకటరెడ్డి
## -దాయాదుల మధ్యే ప్రధాన పోటీ

**కల్లూరు సూర్య న్యూస్ నవంబర్ 30 :**

మండలంలో పేరువంచ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మళ్లీ రసవత్తర రాజకీయాలు మొదలయ్యాయి మొదటి నుంచి రాజకీయ ప్రత్యర్థులుగా ఉన్న కొండపల్లి వాసు వర్సెస్ అంకిరెడ్డి వెంకటరెడ్డి ల మధ్య ప్రధాన పోటీ నెలకొందని చెప్పక తప్పదు గతంలో వీరిద్దరి మధ్య రాజకీయం దోబూచులాడి అక్కడ గ్రామ ప్రజలు ఒకసారి వెంకటరెడ్డిని మరోసారి కొండపల్లి వాసు అవకాశం కల్పించారు తిరిగి డిసెంబర్ 17వ తారీకు జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రధాన పోటీ కొండపల్లి వాసు వర్సెస్ అంకిరెడ్డి వెంకటరెడ్డి అన్న చందంగా పేరువంచ లో రాజకీయ వాతావరణం వేడెక్కింది ఇప్పటికే దాయాదుల మధ్య పోరు అనివార్యం అయిన కారణంగా పేరవంచ గ్రామంలో ఎవరికి వారే రాజకీయ శిబిరాలు ఏర్పాటు చేసుకుని ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు గతంలో 2018 సంవత్సరంలో జరిగిన స్థానిక సంస్థలు ఎన్నికల్లో కొండపల్లి లీలావతి వర్సెస్ అంకిరెడ్డి అనుష రెడ్డిల మధ్య హెూరాహెూరీ పోరు నడిచింది నాటి ఎన్నికల్లో కొండపల్లి లీలావతి



పై అంకిరెడ్డి అనుష రెడ్డి పై చేయి సాధించి విజయం సాధించారు అనంతరం రెండు నెలల వ్యవధిలో జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో నాటి తెరాస అభ్యర్థి అంకిరెడ్డి వెంకటరెడ్డి పై కొండపల్లి వాసు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు అప్పటి నుంచి రాజకీయ ప్రత్యర్థులుగా గ్రామ పంచాయతీ ఎంపీటీసీ సహకార సంఘం ఎన్నికల్లో వారిద్దరి మధ్య రాజకీయ వైరుధ్యం నెలకొంది అంకిరెడ్డి వెంకటరెడ్డి సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య అనుచరుడు గా కొనసాగు తుండగా 2023 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మట్టా రాగమయి గెలుపు కు కొండపల్లి బ్రదర్స్ విశేషంగా కృషి చేసి పేరువంచ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మెజార్టీకి ఓట్లు సాధించారు ప్రస్తుతం జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తిరిగి కొండపల్లి వాసు వర్సెస్ అంకిరెడ్డి వెంకటరెడ్డి మరలా పోటీలో నిలవడం అనివార్యమైంది దీంతో దాయాదుల మధ్య జరిగే రాజకీయ చదరంగంలో ఎవరు పై చేయి సాధిస్తారనేది మరో 20 రోజులు వేచి చూడాల్సిందే ఇప్పటికే గ్రామంలో కొండపల్లి వాసు తన రాజకీయ ఎత్తుగడలను మొదలుపెట్టి ఓటర్లను ప్రసానం చేసుకునే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు అంతేకాక సత్తుపల్లి నియోజకవర్గం తో పాటు ఉమ్మడి జిల్లా స్థాయిలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న ముఖ్యమైన నేతల సహకారం కూడా కొండపల్లి వాసు కు ఉందని గ్రామస్థులు చర్చించుకుంటున్నారు డిసెంబర్ 17న జరిగే పంచాయతీ ఎన్నికల్లో కొండపల్లి వాసు పై చేయి సాధిస్తారని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# శ్రీ చైతన్య జోనల్ క్రీడల బహుమతి ప్రధానోత్సవం

**సూర్య ప్రతినిధి ఖమ్మం**

క్రీడలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడతాయి మల్లెంపాటి శ్రీవిద్య. శ్రీ చైతన్య వార్షిక ముగింపు క్రీడా ఉత్సవాలలో భాగంగా శనివారం రాత్రి స్థానిక సర్దార్ పటేల్ స్టేడియం నందు పండుగ వాతావరణం నెలకొంది. . ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ చక్కటి ఉత్సాహ వాతావరణంలో విద్యార్థులు ఉపాధ్యాయులు క్రీడలలో పాల్గొని మానసిక ఆనందాన్ని పొందారు అని అన్నారు. శారీరకంగా దూరంగా ఉంటే మానసికంగా కూడా సంసిద్ధులుగా తయారవుతారని తెలియజేశారు. దీనిలో భాగంగా సీనియర్, జూనియర్ భాగాలలో బాలురు, బాలికలకు విడివిడిగా కబడ్డీ కోకో, వాలీబాల్, త్రోబాల్, క్యారమ్స్, చెస్, మరియు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం జోన్ లోనే మహబూబాబాద్, మధిర, సత్తుపల్లి ఖమ్మం నగరం వివిధ బ్రాంచల నుండి విద్యార్థులు హాజరుగా అన్ని విభాగాలలో ఖమ్మం లోని మమతా రోడ్ చైతన్య ఒలంపియాడ్ పాఠశాలకు ఓవరాల్ ఛాంపియన్షిప్ దక్కించుకోగా ఖమ్మంలోని శ్రీ చైతన్య సీ.బీ.ఎస్.సి బ్రాంచ్ నకు రన్నర్స్ ఛాంపియన్షిప్ దక్కింది. శ్రీవిద్య గెలుపొందిన విద్యార్థులు విద్యార్థులకు బహుమతులు ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.జీ.ఎం చేతన్ మాధుర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ విధంగా క్రీడలు నిర్వహిస్తూ విద్యార్థులలో విద్యతో పాటు క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం మా విద్యాసంస్థల ప్రధాన ఉద్దేశం అని





పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్స్ టి. ఎల్. ఎన్. శర్మ, నాగప్రవీణ, ఏడుకొండలు, శ్రీదేవి, నీరజ, నివేదిత, రవికుమార్, అర్జున్, విజయ్ కుమార్, మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్స్ ఆధ్వర్యంలో వనభోజనాలు

**కల్లూరు నవంబర్30(సూర్య న్యూస్)**



కల్లూరు మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఆదివారం నిర్వహించిన వనభోజనాల వేడుకల్లో సభ్యులు సరదాగా సమయం గడిపారు. మండల పరిధిలోని అందమైన మామిడి తోటలో జరిగిన ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు కలిసి ఆనందించారు. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సాంప్రదాయ భోజనాలతో కూడిన ఈ వేడుక పాల్గొన్న అందరినీ ఉత్సాహంగా మార్చింది. అసోసియేషన్ అధ్యక్షుడు రాంబాబు,పెద్దలు మాట్లాడుతూ, ఈ వనభోజనాలు వలన మా వృత్తిపరమైన ఒత్తిళ్ల నుంచి విముక్తి ఇచ్చి, బంధాలను మరింత బలోపేతం చేసింది అని. ఫోటోగ్రాఫీ రంగంలో మనం అందరం కలిసికట్టుగా ముందుకు సాగాలని అని తెలిపారు. మండలం లోని వివిధ స్టూడియోల నుంచి చేరుకున్న సభ్యులు గ్రూప్ ఫోటోలు, క్యాండిడ్ షాట్లు తీసుకుంటూ స్వంత వృత్తిని కూడా ప్రదర్శించారు. ఈ కార్యక్రమం ద్వారా మండల ఫోటోగ్రాఫర్ల మధ్య ఐక్యత, సౌహృదం పెరిగాయి. స్థానిక ప్రజలు కూడా ఈ సందర్భాన్ని ప్రశంసించారు. భవిష్యత్ లో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు...

# నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

**-ముజ్జుగూడెం, నేలకొండపల్లి కేంద్రాలను పరిశీలించిన డీసీపీ**





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

పంచాయతీ నామినేషన్ కేంద్రాలను ఖమ్మం అదనపు కలెక్టర్ డాక్టర్. పి.శ్రీజ పరిశీలించారు.మండలం లోని నేలకొండపల్లి, కోనాయిగూడెం, రాజేశ్వరపురం తదితర కేంద్రాలను పరిశీలించారు. నామినేషన్ కేంద్రాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఆమె వెంట తహశీల్దార్.వి.వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ.యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ తదితరులు పాల్గొన్నారు.

**అడిషనల్ డీసీపీ తనిఖీలు...**

మండలం లోని ముజ్జుగూడెం, నేలకొండపల్లి నామినేషన్ కేంద్రాలను ఖమ్మం అడిషనల్ డీసీపీ (లాఅండ్అరర్) ప్రసాదరావు తనిఖీ చేశారు...ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు.. నామినేషన్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఏర్పాటుచేసిన పోలీసు బందోబస్తుతో నిచితంగా పర్యవేక్షించాలని కోరుతూ అధికారులను ఆదేశించారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమాలిని తప్పకుండా పాటించాలని సూచించారు.

# యువ భారత్ శక్తి ఫౌండేషన్ ద్వారా రూ. 45,000/- ఆర్థిక సహాయం

**– ఏ సి పి వసుంధర యాదవ్ ఐపిఎస్ చేతుల మీదుగా అందజేత.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

యువ భారత్ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సత్తుపల్లి మండలం రామానగరం గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన నక్క మనీషా గత కొన్ని రోజులుగా వెన్నుపూస సమస్యలతో బాధపడుతూ హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుంది. ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న విషయాన్ని తెలుసుకున్న యువ భారత్ శక్తి ఫౌండేషన్ సోషల్ మీడియా ద్వారా దాతల సహాయ సహకారాలతో రూ. 45,000/- ఫండింగ్ చేయడం జరిగింది. ఈ మొత్తం రూ. 45,000/- లు కల్లూరు ఏ సి పి వసుంధర యాదవ్ ఐపిఎస్ చేతుల మీదుగా ఆదివారం నాడు మనీషా అన్న లక్ష్మణ్ రావు కి అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఏసీబీ మాట్లాడుతూ ఆపదలో ఉన్న మహిళ ప్రాణాలు కాపాడటానికి ముందుకు వచ్చి సహాయం చేసిన ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని సేవలు అందించి ఎంతో మందిని ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ముఖ్య సభ్యులు పాల్గొన్నారు.

# మేజర్ పంచాయతీ అభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తా

-కాంగ్రెస్ అభ్యర్థి పసుపులేటి శ్రీలత



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

నేలకొండపల్లి మేజర్ పంచాయతీ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా నిరంతరం కృషి చేస్తా నని కాంగ్రెస్ అభ్యర్థి పసుపులేటి శ్రీలత పేర్కొన్నారు.స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో అదివారం ముఖ్య కార్యకర్తల సమావేశం ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...స్థానిక సమస్యల పై అందరి సహకారంతో పరిష్కారం కు కృషి చేస్తానని అన్నారు. జిల్లాలోనే నేలకొండపల్లి మేజర్ పంచాయతీ ని మోడల్ పంచాయతీ గా తీర్చిదిద్దేందుకు తనకు అవకాశం కల్పించాలని కోరారు.ఈ సమావేశంలో బొడ్డు బొందయ్య. రాయపూడి నవీన్. యం.వెంకన్న, చెరుకూరి వీరభద్రం,గుండా బ్రహ్మం. జగన్మోహన్రావు, శ్రీనివాస్సింగ్, మోర మల్లయ్య,కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నారపాటి దాస్‌ను పరామర్శించారు

-ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా. సురేష్ నాయక్



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ : ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 32 వ వార్డ్ కి చెందిన నారపాటి. దాస్ గత కొంత కాలం గా పక్షవాతం తో బాధపడుతూ ఆసుపత్రి నందు చికిత్స చేయించుకొని వారి ఇంటి దగ్గర లేవలేని పరిస్థితుల్లో ఉండగా స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకొని ఎదులాపురం లోని వారి స్వగృహానికి వెళ్లి వారిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని వారి కుటుంబసభ్యుల ద్వారా అడిగి తెలుసుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. అలాగే వారికి వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.తన వంతు సహాయంగా 5000 రూపాయలు, బియ్యం మరియు నిత్యావసర సరుకులు అందించారు. ఈ సందర్భంగా వారితో పాటు ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి. సురేష్, వెంపటి. వెంకన్న,ఎర్ర. శేఖర్ రెడ్డి,కేసిరెడ్డి.సురేష్ రెడ్డి, వడ్లకుండ. బుజంగరావు,భద్ర చారి తదితరులు పాల్గొన్నారు.,

# కూసుమంచిలో ఎన్నికల ఏర్పాట్లు పరిశీలించిన..డిపిఓ ఆశాలత...



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...

మండలంలోని జరగనున్న రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా మండలంలోని 41 గ్రామపంచాయతీలో జరిగే ఎన్నికల ఏర్పాట్లను ఖమ్మం జిల్లా డిపిఓ ఆశాలత ఆదివారం పరిశీలించారు. ఇందులో భాగంగా ఆమె పలు సూచనలు చేశారు.నామినేషన్ కేంద్రంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి ఫారాలు పూర్తి చేయాలని అభ్యర్థులకు సహాయం అందించాలని ఆమె సూచించారు. ఎన్నికల నియమాలిని పాటించేలా అభ్యర్థులకు కూడా ఈ అంశంపై అవగాహన కల్పించాలని అభ్యర్థులైన నియమ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే ఫిర్యాదు చేయాలని సిబ్బందికి సూచించారు.. నిబంధనలు ఉల్లంఘిస్తే తక్షణమే ఫిర్యాదు చేయాలని ఆమె అన్నారు...ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జస్వంత్ కుమార్ రామచంద్రరావు, పంచాయతీ కార్యదర్శి నీరజ తదితరులు పాల్గొన్నారు...

# సుబ్లేడ్ గ్రామాభివృద్ధికి యువ మహిళ ముందడుగు





తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్:-

తిరుమలాయపాలెం మండల పరిధిలోని సుబ్లేడు గ్రామ అభివృద్ధి దిశగా ఒక మహిళ దృఢ సంకల్పంతో ముందుకు రావడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. సుబ్లేడు గ్రామానికి చెందిన యువ మహిళా సంగ బత్తుల స్వాతిరెడ్డి గ్రామ సర్పంచ్ పదవికి నామినేషన్ వేస్తూ గ్రామ సేవకు తనను అంకితం చేసుకుంటానని ఆమె ప్రకటించడం గ్రామంలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఆమె జిల్లా కాంగ్రెస్ నాయకులుజిల్లా కాంగ్రెస్ నాయకులు సొసైటీ చైర్మన్ బీరోలు సొసైటీ చైర్మన్ రామసహాయం నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు పెద్ద ఎత్తున నామినేషన్ వేసేందుకు గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై శుభాకాంక్షలు తెలుపుతూ తమ మద్దతు ప్రకటించారు.నామినేషన్ అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు తాను పూర్తి స్థాయి కృషి చేస్తానని, గ్రామ ప్రజలు అవకాశం ఇస్తే ప్రాథమిక సౌకర్యాల నుంచి అభివృద్ధి పనుల వరకు ప్రతి అంశాన్నీ ప్రాధాన్యంగా చేపడతానని హామీ ఇచ్చారు. గ్రామంలోని రహదారులు, తాగునీటి సమస్యలు, విద్యుత్ సరఫరా, మహిళల స్వయం ఉపాధి అవకాశాలు, యువత కోసం అభివృద్ధి కార్యక్రమాలుఇలాంటి ప్రతి అంశాన్ని పట్టించుకుని గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి తాను కట్టుబడి ఉన్నట్లు తెలిపింది.గ్రామం తన కుటుంబంలా భావించి సేవ చేయడం తన ధ్యేయమని ఆమె స్పష్టం చేస్తూ, ప్రజలతో కలిసి గ్రామాభివృద్ధికి కృషి చేయడం తన జీవితంలో ఒక గొప్ప బాధ్యతగా భావిస్తున్నానని పేర్కొన్నారు. సంగ బత్తుల స్వాతి రెడ్డి ముందుకు రావడం ద్వారా మహిళల భాగస్వామ్యం పెరగడం గ్రామ ప్రజాస్వా మ్యానికి, గ్రామీణ అభివృద్ధికి శుభ సంకేతమని గ్రామ పెద్దలు, స్థానిక మహిళలు అభిప్రాయపడ్డారు.నామినేషన్ రోజు గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమం గ్రామ ప్రజల్లో ఎన్నికల పట్ల మరింత ఆసక్తిని రేకెత్తించగా, మహిళా నాయకత్వాన్ని స్వాగతిస్తున్నట్లు గ్రామస్తులు తెలియజేశారు.

## రఘునాధపాలెం సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు

రఘునాథపాలెం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా గండు చంద్రయ్య, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో నమినేషన్ పత్రాలను దాఖలు, రఘునాధపాలెం సర్పంచ్ గా గండు చంద్రయ్య గెలుపు ఖాయమని రఘునాధపాలెం గ్రామస్తులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. జూపెడ సర్పంచ్ అభ్యర్థిగా వనవాసం నరేందర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు 2019లో సర్పంచ్ గా పోటీ చేసి అతి తక్కువ మెజారిటీతో ఓడిపోయారు.2025లో ప్రజలు ముందుకు వస్తున్నారని. జూపెడ గ్రామస్తులు అన్న తిరిగి పోటీ చేయాలని కోరుతున్నారిని గ్రామస్తుల అభిప్రాయం మేరకు పోటీ చేసేందుకు బరిలో దిగుతున్నానని జూపెడ గ్రామానికి సేవ చేయాలన్న కోరిక నవంబర్ 14 తో తీరబోతుందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ పార్టీకి రాజీనామా సిపిఎంలో పలు కుటుంబాల చేరిక



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...

మండలంలోని ముత్యాల గూడెం గ్రామంలో పేరెల్లి శ్రీనివాసరావు నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ఆదివారం మండల పార్టీ కార్యదర్శి తోటకూరి రాజు సమక్షంలో సిపిఎం తీర్థం పుచ్చుకున్నారు. వీరిలో ఎంతో కాలంగా కాంగ్రెస్ పార్టీలో తన తాతల తండ్రుల నుండి ఉంటున్న పేరెల్లి శ్రీనివాసరావు, పేరెల్లి వెంకటరమణ, తాళ్లపల్లి మనోజ్ కుమార్, పేరెల్లి మహేష్, తో పాటు పలు కుటుంబాలకు చెందిన కాంగ్రెస్ వారు సిపిఎం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పేరెల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీనీ నమ్ముకొని ఎంతో సేవలు చేసి తమ తాత తండ్రుల నుండి కాంగ్రెస్ పార్టీకి కేరాఫ్ అడ్రస్ గా ఉన్న వారిని పార్టీ నాయకత్వం గుర్తించకుండా ఇంకా పదవుల పంపకాలు గుర్తింపు ఇచ్చిన వారికే ఇస్తూ కష్టపడే కార్యకర్తలను విస్మరిస్తున్న స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై విరక్తి చెంది ఈరోజు సిపిఎం పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తోటకూరి రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించడం వల్లనే ప్రజలు విసుగు చెంది సిపిఎం పార్టీ నాయకత్వంలో ముత్యాల గూడెం గ్రామంలో సిపిఎం లో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు శనమంతరావు, చిట్టూరి వెంకన్న, కృష్ణయ్య, బడేటి శీను తదితరులు ఉన్నారు.

# పొన్నేకంటి ఆధాంను పరామర్శించారు

-ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా. సురేష్ నాయక్



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 32 వ వార్డ్ కి చెందిన పొన్నేకంటి. ఆధాం గత కొంత కాలం గా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రి నందు చికిత్స చేయించుకొని వారి ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటుండగా స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకొని ఎదులాపురం లోని వారి స్వగృహానికి వెళ్లి వారిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని వారి కుటుంబసభ్యుల ద్వారా అడిగి తెలుసుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. అలాగే వారికి వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.తన వంతు సహాయంగా 5000 రూపాయలు అందించారు. ఈ సందర్భంగా వారితో పాటు ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి. సురేష్, వెంపటి. వెంకన్న,ఎర్ర. శేఖర్ రెడ్డి,కేసిరెడ్డి.సురేష్ రెడ్డి, వడ్లకుండ. బుజంగరావు,భద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

# నీలాద్రి అర్బన్ పార్క్‌లో జింక మృతి



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:

ఫెన్సింగ్ దాటేందుకు ప్రయత్నించి జింక మృతి చెందిన సంఘటన ఆదివారం తెల్లవారుజామున సత్తుపల్లి నీలాద్రి అర్బన్ పార్కో చోటుచేసుకుంది. ఫారెస్ట్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. సత్తుపల్లి పట్టణం వేంసూర్ రోడ్ నందు గల నీలాద్రి అర్బన్ పార్కులో ఉన్న జింక ఒకటి ఫెన్సింగ్ను దాటేందుకు ప్రయత్నించగా ఫెన్సింగ్లో కాలు ఇరుక్కొని జింక మృతి చెంది ఉండవచ్చునని అధికారులు స్పష్టం చేశారు. జింకకు రైట్ సైడ్ లెగ్ పూర్తిగా విరిగి పోవడంతో తీవ్ర రక్తస్రావం అయి మృతి చెంది ఉండవచ్చు అని అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే అర్బన్ పార్క్ గత కొంతకాలం నుంచి వరుసగా వీధి కుక్కలు జింకలపై దాడికి పాల్పడటం, అలాగే పార్కో ఉన్న ఐదు జింకలు అనేక వ్యాధుల బారిన పడి మృతి చెందటం, ఇటీవల అర్బన్ పార్కులోకి ఆగంతుకులు ప్రవేశించి ఐదు జింకలను గన్తో కాల్చి చంపి ఓ వేడుకకు జింక మాంసం విందు వడ్డించారని జిల్లా ఫారెస్ట్ అధికారికి అందిన ఫిర్యాదు మేరకు జిల్లా ఫారెస్ట్ అధికారి టాస్క్ ఫోర్స్ బృందాలను సత్తుపల్లికి పంపి సమగ్ర విచారణ చేపట్టారు.

# బిఆర్ఎస్ నుంచి సిపిఐలోకి 75 కుటుంబాలు చేరిక

**- పార్టీ కండువలను కప్పి ఆహ్వానించిన మౌలానా, దండి , పుచ్చకాయల**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఖమ్మం రూరల్ మండలంలోని పల్లెగూడెం బిఆర్ఎస్ నుంచి 75 కుటుంబాలు ఆదివారం సిపిఐ లో చేరాయి. వీరు బిఆర్ఎస్ మండల నాయకుడు కళ్లెం సీతయ్య ఆధ్వర్యంలో సిపిఐ పాలేరు నియోజకవర్గ నాయకులు లింగా వెంకటనారాయణ చొరవతో వచ్చారు. పార్టీలో జాయిన్ అయిన వారికి సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పుచ్చకాయల కమలాకర్ పార్టీ జెండాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో జాయిన్ అయినా కళ్లెం సీతయ్య, బొమ్మిల ముత్తయ్య ,కృష్ణ , ఉబీది కొరవి, అలెటి వెంకన్న, కళ్ళెం ఉప్పలయ్య , వెంకటమ్మ మాట్లాడారు... ఈ ప్రాంతంలో సిపిఐ పార్టీ చేస్తున్న పాలన అభివృద్ధికి ఆకర్షితులై తమతోపాటు తమ కుటుంబాలు చేరినట్లు తెలిపారు. బలమైన సిపిఐ పార్టీని మరింత బలోపేతం చేసేలా సైనికుల పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కళ్లెం ముత్తయ్య, మాజీ ఎంపీటీసీ అన్నమ్మ , భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్:-**
తిరుమలాయపాలెం మండలం కేంద్రంలో భారతీయ జనతా పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల సమావేశం మండల కన్వీనర్ ఇందూరి మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లగట్టు ప్రవీణ్ కుమార్ పాల్గొని మండలం లోని అన్ని గ్రామ పంచాయతీ ల్లో సర్పంచ్,వార్డు స్థానాలకు పోటీ చేస్తున్నామన్నారు. గ్రామ పంచాయతీలకు వచ్చే ప్రతి పైసా కేంద్ర ప్రభుత్వం నుండి వస్తుందని, రైతులకు క్రమం తప్పకుండా కిసాన్ సమ్మాన్ నిధి,స్వచ్ఛ భారత్ లో భాగంగా మరుగుదొడ్లు, వీధి దీపాలు, పర్యావరణ పరిశుభ్రత, ఉజ్వల యోజన లో ఉచిత గ్యాస్ సిలిండర్లు సరఫరా ఇలాంటి ప్రజా అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్న భారతీయ జనతా పార్టీ మద్దతుతో పోటీ చేసిన అభ్యర్థులను అత్యధిక సంఖ్యలో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రజినీ రెడ్డి, జిల్లా నాయకులు నల్లగట్టు ఉపేందర్,దారమళ్ళ ఉపేందర్,రవీందర్, మండల నాయకులు బాలాజీ, లక్ష్మీ నారాయణ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మొదటి రోజు నామినేషన్...

**-నాలుగు సర్పంచ్,రెండు వార్డులకు...**




**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్**
స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా రెండో విడత ఎన్నికల కు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియ ఆదివారం ప్రారంభమైంది. మండలం లోని 41 గ్రామ పంచాయతీలకు,364 వార్డులకు గాను నామినేషన్ల ప్రక్రియ ప్రారంభించారు. మొత్తం 13 నామినేషన్ కేంద్రాలలో నామినేషన్ల స్వీకరణ కు ఏర్పాట్లు చేశారు. తొలి రోజు గైగొల్లపల్లి 1, పాలేరు-1, మల్లెపల్లి. 1జీళ్ల చెరువు- 1 గ్రామ పంచాయతీలకు సర్పంచ్ స్థానాలకు నామినేషన్ల ను వేశారు. అదే విధంగా కూసుమంచి పంచాయతీ లో 1,పాలేరు 1 వార్డులకు నామినేషన్ల వేశారు. నామినేషన్ కేంద్రాల వద్ద హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేశారు. ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. నామినేషన్ల ప్రక్రియ ను ఎంపీడీఓ జస్వంత్ కుమార్ ,మండలపంచాయతీ అధికారి రామచంద్ర రావు పరిశీలించారు.

# సింగరేణి(కారేపల్లి)గ్రామంలో ఉచిత వైద్య శిబిరం..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి నవంబర్ 30)గ్రా మంలోని పెద్దమ్మ ఆలయం దగ్గర,,అమ్మ వైద్యలయం ,,ఆధ్వర్యలో కారేపల్లి హైస్కూల్‌లో ఆదివారం మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరానికి రోగులు తరలి వచ్చారు. చిన్నపిల్లల వైగ్య నిపుణులు డాక్టర్ అజ్మీర భగత్‌సింగ్, ఎముక కండరాల వైద్య నిపుణులు డాక్టర్ అజ్మీర సుభాష్‌చంద్రబోస్,స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ అజ్మీర దీపిక రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణి చేశారు,షుగర్,బీపీ, బోన్‌విక్ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈసందర్బంగా డాక్టర్ అజ్మీర భగత్‌సింగ్ మాట్లాడుతూ అందరికి అందుబాటులోని కారేపల్లిలో అన్నిసౌకర్యాలతో అమ్మ హాస్పిటల్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఖమ్మం వంటి పట్టణాలకు అధునిక పరికరాలతో వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు.


# వెంకిట్యాతండాలో ఘనంగా ఇరుముడి

**-అన్నదానం ప్రారంభించిన మాజీ జడ్పీటీసీ..**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి నవంబర్ 30)మండలం వెంకిట్యాతండాలో ఆదివారం,అయ్యప్పమాలధారుల ఇరుముడి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 41 రోజుల మండల దీక్షను పూర్తి చేసుకున్న అయ్యప్పమాల ధారులు వెంకిట్యాతండా సీతారామాంజనేయ ఆలయంలో ఇరుముడి కట్టు వేడుకను జరిపారు. గురుస్వాములు శివ, బానోత్ బాలు స్వాముల ఆధ్వర్యంలో ఇరుముడి వేడుక నిర్వహించారు. ఈసందర్బంగా ఏర్పాటు చేసిన అన్నదానంను మాజీ జడ్పీటీసీ బానోత్ దేవ్లానాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు బానోతు భూలీ,వాంకుడోత్ కృష్ణ,గుగులోత్ కృష్ణ, గ్రామపెద్దలు గుగులోత్ శోభన్,గుగులోత్ నరేందర్,గుగులోత్ రమేష్,బానోత్ లెనిన్, వాంకుడోత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రాజుపేటలో కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరిక.....



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**
మండలంలోని రాజుపేట బజార్లో కాంగ్రెస్ పార్టీని సుమారు 50 కుటుంబాలు టిఆర్ఎస్ పార్టీలో చేరాయి.. పెరిక సింగారం మాజీ ఎంపీటీసీ మోదుగు వీరభద్రం అంజి బాబు, నాయకుల సమక్షంలో గ్రామ శాఖ సభ్యులు వారికి పార్టీ కండువ కప్పి బి ఆర్ఎస్ పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం 01 డిసెంబర్ 2025



## కాంగ్రెస్‌లో భారీ చేరికలు


11లో

## మద్యం సిండికేట్ పై మాజీ ఎమ్మెల్యే హాట్ కామెంట్స్

- మద్యం ప్రియులకు అండగా బీఆర్ఎస్
- గల్లీ గల్లీకి బెల్టుషాపులు ఎలా వచ్చాయి
- సోషల్ మీడియా వేదికగా ఆగ్రహం
- స్థానిక ఎన్నికల సమయంలో వేడెక్కుతున్న రాజకీయం

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**



పినపాక మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సోషల్ మీడియా వేదికగా మద్యం సిండికేట్ పై హాట్ కామెంట్స్ చేశారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం నుండి కొత్త మద్యం షాపులను ప్రారంభించ నున్న నేపథ్యంలో రేగా కాంతారావు కామెంట్స్ హాట్ హాట్ గా మారాయి.ఆదివాసీ ప్రాంతాల్లో అంతా బినామీలే..అసలు ఓనర్లు గుమస్తాలు.మద్యం ప్రియులకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుందని..ఎంఆర్పి ధరలకు అమ్మే వరకు పోరాటం చేస్తామని.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలను మత్తులో ముంచి ఖజానా నింపుకునే ప్రయత్నంలో ఉందని కామెంట్స్ పోస్ట్ చేసారు.సిండికేట్ల నుండి అధికారులకు ఎక్కువ మొత్తంలో ముడుపులు అని..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బెల్టుషాపులు ఎత్తి వేస్తామని చెప్పిన రేవంత్ మాటలు ఎక్కడికి పోయాయని కామెంట్స్ తీవ్ర చర్చ సాగుతోంది. స్థానిక ఎన్నికల సమయంలో మళ్లీ పినపాకలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది.

### ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభానికి

# సమగ్ర ఏర్పాట్లు చేయాలి

## అధికారులు క్రమశిక్షణతో బాధ్యతలు నిర్వర్తించాలి

- ఉమ్మడి ఖమ్మం జిల్లాలోరహదారులు, నీటిపారుదల, విద్యుత్ రంగాల అభివృద్ధి
- గోదావరి జలాలను ప్రతి ఎకరకు చేరవేసే దిశగా అడుగులు..
- రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్, సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల సమీక్ష



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్ న్యూస్)**

ఈనెల 2న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏర్పాటు చేసిన డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విచ్చేయ నున్న సందర్భంలో, ఏర్పాట్లను రాష్ట్ర వ్యవసాయ, సహకార మార్కెటింగ్, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం సమగ్రంగా పరిశీలించారు. ఈ పరిశీలన కార్య క్రమంలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, అశ్వరావుపేట శాసనస భ్యులు జారే ఆదినారాయణ, పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, రాహుల్ తదితర అధికారులు పాల్గొన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముందుగా శిలాఫలకం ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం యూనివర్సిటీ ప్రాంగణాన్ని పర్యవేక్షించి, జరుగుతున్న పనుల పురోగతిని వివరంగా తెలుసుకున్నారు. సభాస్థ లాన్ని సందర్శించిన మంత్రి అక్కడ జరుగు తున్న ఏర్పాట్లపై అధికారుల నుండి వివరాలు తెలుసుకొని సూచనలు ఇచ్చారు. తరువాత యూనివర్సిటీ ఆడిటోరియంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొని ఏర్పాట్లను




సమీక్షించారు. మిగతా 8లో

### ఆలు లేదు చూలు లేదు..

# అప్పుడే ఉపసర్పంచా?

- ఉప సర్పంచ్ పదవి కోసం లాబీయింగ్
- వార్డులపై ఫోకస్ పెట్టని పార్టీలు
- మేజర్ పంచాయతీ పైనే అందరి దృష్టి
- కాంగ్రెస్ లో పాత వర్సెస్ కొత్త



**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)**

స్థానిక సంస్థల ఎన్నికలకు నామినేషన్లు దాఖలు చేసే ప్రక్రియ శనివారం సాయంత్రంతో ముగిసింది. పోటీలో ఎవరు ఉంటారు...ఎవరు ఉపసంహరించుకుంటారో ఇంకా తేలకుండానే చర్ల మేజర్ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ పదవికి నేనంటే నేనని ఇటు అధికార కాంగ్రెస్ పార్టీలో అటు టిఆర్ఎస్, సిపిఎం కూటమిలో పలువురు అభ్యర్థులు పోటీపడుతున్నారు. ఎవరి స్థాయిలో వారు సీనియర్ నాయకులతో మంతనాలు జరుపుతున్నారు. సర్పంచ్ పదవికి గిరిజన అభ్యర్థి కాబట్టి ఉప సర్పంచ్ పదవి గిరిజనేతరులకు ఇవ్వడం గతం నుండి జరుగుతుంది. కానీ ఈ సారి ఎన్నికల్లో ఆ రివాజును పక్కకు పెట్టి ఉప సర్పంచ్ పదవిని గిరిజనేతరులకు దక్కనివ్వకుండా కొందరు కాంగ్రెస్ నేతలు పావులు కదుపుతున్నారని ఆ పార్టీ సీనియర్ నాయకులే బాహాటంగా చెప్పుకొస్తున్నారు. మిగతా 8లో

### కనికరించని

# కార్పొరేట్ మెడికల్ బోర్డు

- కానరాని కారుణ్యం
- సింగరేణిలో మెడికల్ ఫిట్ లేని కార్మికులకు విధులు, ఫిట్ అయిన కార్మికులకు అన్ఫిట్
- కార్మిక సమస్యలు పట్టని గుర్తింపు సంఘం
- అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులకు ఇకనైనా న్యాయం జరిగేనా?



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)**

సింగరేణి సంస్థలో కారుణ్య నియామకం అర్హులైన కార్మికులకు కాకుండా అనర్హులకే దక్కుతున్నాయి అనే విమర్శలు వినిపిస్తున్నాయి. సింగరేణిలో అనేక కష్ట నష్టాలకోర్చి విధులు నిర్వర్తిస్తూ వయసు రీత్యా తీవ్ర అనారోగ్య కారణాలతో సింగరేణి కార్పొరేట్ మెడికల్ బోర్డుకు అర్జీ పెట్టుకుంటే విధులు నిర్వహించలేని స్థితిలో అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలిసికూడా మెడికల్ ఫిట్ చేస్తూ విధులకు హాజరవ్వాలంటూ మిగతా 9లో

సూర్య
www.suryaa.com

# ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభానికి సమగ్ర ఏర్పాట్లు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ భూగోళ శాస్త్రాలు, సహజ వనరులు, ఖనిజ పరిశోధనలకు ప్రధాన కేంద్రంగా నిలిచే విధంగా దేశంలోనే ప్రత్యేకత కలిగిన ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందని తెలిపారు. గతంలో సింగరేణి నిర్వహించిన 'స్కూల్ ఆఫ్ మైన్స్' అనుభవాన్ని గుర్తుచేస్తూ, జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ స్థాపనకు చేసిన కృషి గురించి వివరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విశ్వవిద్యాలయం లేమి నేపథ్యంలో ప్రత్యేక యూనివర్సిటీ అవసరాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించి వెంటనే ఆమోదం తెలపడంతో ఈ ప్రాజెక్ట్ రూపుదిద్దుకుందని చెప్పారు. కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచనలతో రూపొందించిన ప్రతిపాదనను ప్రభుత్వం నిపుణులతో ఆరు నెలలపాటు పరిశీలించి, సాధ్యతా నివేదిక ఆధారంగా అసెంబ్లీలో ప్రకటించిందని మంత్రి వివరించారు.ఖనిజ సంపదలకు పుట్టినిల్లు'గా పేరుగాంచిన కొత్తగూడెం జిల్లా, అరుదైన ఖనిజ సంపద లభ్యమయ్యే ప్రాంతంగా ఉండడంతో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపనకు అత్యుత్తమ ప్రదేశమైందని మంత్రి తెలిపారు. దేశ ఆర్థిక సంస్కరణలకు మార్గదర్శకుడైన, పదేళ్లు భారత ప్రధానిగా పని చేసిన డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి సేవలను గౌరవిస్తూ యూనివర్సిటీకి ఆయన పేరు పెట్టాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, మంత్రివర్గం మరియు అసెంబ్లీ దీనిని ఆమోదించాయని వివరించారు. జాతీయ రహదారి పక్కనే అభివృద్ధి చెందుతున్న ఈ యూనివర్సిటీ భవిష్యత్తులో ప్రపంచ స్థాయి పరిశోధనా సంస్థగా నిలవనున్నదని అన్నారు.పాల్వంచలో గడువు పూర్తి చేసిన విద్యుత్ పతి కేంద్రాలను తొలగించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త పర్యావరణహిత విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నిర్మాణానికి ముఖ్యమంత్రి ఆమోదం తెలిపినట్లు తెలిపారు. అలాగే కొత్తగూడెం బైపాస్ రహదారి కోసం రూ 420 కోట్లతో జాతీయ రహదారి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించారని పేర్కొన్నారు. మెడికల్ కాలేజీలో హాస్టల్ సదుపాయాల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరలో మంజూరు పొందనున్నట్లు తెలిపారు.సీతారామ ప్రాజెక్ట్‌లో భాగంగా డిస్ట్రిబ్యూటర్ కెనాల్స్ నిర్మాణానికి అవసరమైన రూ 3400 కోట్ల నిధులు ముఖ్యమంత్రి ఆమోదించినట్లు వెల్లడించారు. పినపాక, మరెళ్లపాడు, తుమ్మలచెరువు , సింగం భూపాలం, అశ్వరావుపేట, అన్నదైవంపాడు, ముకమామిడి అభివృద్ధితోపాటు డిస్ట్రిబ్యూటర్ కెనాల్ భూసేకరణకు నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు.



దీని ద్వారా వైరా, సత్తుపల్లి, మధిర, అశ్వరావుపేట, కొత్తగూడెం, పినపాక నియోజకవర్గాలకు గోదావరి జలాలు అందనున్నాయని చెప్పారు.కొత్తగూడెం–ఇల్లందు–హైదరాబాద్ రహదారి నిర్మాణానికి ఆమోదం లభించగా పనులు ప్రారంభించబడ్డాయని మంత్రి తెలిపారు. భద్రాచలం–మణుగూరు– ఏటూరునాగారం –చౌటాల రహదారి నిర్మాణం కోసం అటవీ శాఖ రెండు లైన్ల రహదారికి అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు పనులు పురోగతిగా ఉన్నాయని తెలిపారు . ఖమ్మం కేంద్రంగా సూర్యాపేట–రాజమహేంద్రవరం–నాగపూర్–అమరావతి రహదారులు పూర్తి కానున్నాయని, ఖమ్మం–భద్రాద్రి జిల్లాల అభివృద్ధి కోసం రింగురోడ్డు కూడా ఆమోదించబడ్డాయని వివరించారు. ఉమ్మడి జిల్లా అభివృద్ధిలో భాగంగా రహదారులు, నీటిపారుదల విద్యుత్ రంగాలలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్టు మంత్రి వెల్లడించారు.

### -కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ...

పాల్వంచ పునర్జీవనంలో భాగంగా విద్యుత్ ఉపకేంద్రాల మంజూరు ప్రజల్లో సంతోషాన్ని కలిగించిందని తెలిపారు. కొత్తగూడెం పట్టణంలో సింగరేణి సహకారంతో నూతన బస్టాండ్ నిర్మించేందుకు, పాల్వంచలో జెన్‌కో సహకారంతో ఆధునిక బస్టాండ్ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధిని ప్రతిబింబించేలా అన్ని సౌకర్యాలతో బస్టాండ్ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, కొత్తగూడెం జిల్లాలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపన గర్వకారణమని ఎమ్మెల్యే తెలిపారు. డిసెంబర్ 2న జరిగే యూనివర్సిటీ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.



### ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై జిల్లాస్థాయి సమీక్ష

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై జిల్లాస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్ని శాఖల వారీగా చేపడుతున్న పనుల పురోగతిని, బాధ్యతల అప్పగింపును మంత్రికి వివరించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్యమంత్రి పర్యటనకు చేపడుతున్న భద్రతా చర్యలు, ఏర్పాట్లను వివరించారు. శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న ఏర్పాట్లను మంత్రి వ్యక్తిగతంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూ పరిశోధనల వంటి రంగాల్లో దేశ స్థాయిలో విద్యార్థులకు ఉపయోగపడే ఈ చారిత్రాత్మక కార్యక్రమంలో అధికారులు అత్యంత క్రమశిక్షణతో తమ బాధ్యతలను నిర్వర్తించాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎటువంటి లోటుపాట్లకు అవకాశం లేకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లను సమగ్రంగా పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పర్యటన సజావుగా సాగేందుకు ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనను ప్రజల ప్రతిష్ఠకు తగిన విధంగా అత్యుత్తమంగా నిర్వహించేందుకు అందరూ కలిసి పనిచేయాలని కోరారు. పర్యటన విజయవంతం చెయ్యాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# ఆలు లేదు చూలు లేదు....అప్పుడే ఉపసర్పంచా?

(మొదటిపేజీ తరువాయి)

సర్పంచ్ పదవికి గిరిజన మహిళా రిజర్వేషన్ కాబట్టి ఉప సర్పంచ్ గా మాజీ సర్పంచ్ ను ఎంపిక చేసే దిశగా కొందరు సీనియర్ కాంగ్రెస్ నేతలు ప్రయత్నాలు చేస్తుండగా మరికొందరు నాయకులు మాత్రం ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలుస్తోంది.కాగా సిపిఎం బలపరిచిన బిఆర్ఎస్ లో కూడా ఉంటే సర్పంచ్ పదవికి పలువురు రేసులో ఉన్నట్లుగా సమాచారం.ఎన్నికల అనంతరం ఆయా పార్టీల్లో "ఆ" పదవి కోసమే చీలికలు ఏర్పడే పరిస్థితి మెండుగా కనబడుతున్నదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ వాదనను బలపరిచేలా ఆదివారం మధ్యాహ్నం అందరివాడుగా పేరున్న ఒక నాయకుడి ఇంట్లో కొందరు కొత్త కాంగ్రెస్ నేతలు సమావేశమై తమ కార్యాచరణను చర్చించుకున్నట్టు సమాచారం.

### వార్డులపై ఫోకస్ పెట్టని నాయకులు

చర్ల మండలంలో మొత్తం 26 గ్రామ పంచాయతీలు ఉండగా దాదాపు అన్ని రాజకీయ పార్టీలు కేవలం సర్పంచ్ స్థానాలకు మాత్రమే బలమైన అభ్యర్థులచే తమ తమ పార్టీల నుండి నామినేషన్లు దాఖలు చేశారు. వార్డు సభ్యులుగా పోటీ చేయడానికి అభ్యర్థులను ఎంపిక చేయడంలో ఏమాత్రం ఆసక్తి చూపలేదనే చెప్పవచ్చు. మండలంలోని కొన్ని గ్రామపంచాయతీల లోని కొన్ని వార్డులలో ఒక్కొక్క నామినేషన్ దాఖల



వడం ఇందుకు నిదర్శనం. రెండు ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, టిఆర్ఎస్ లు నామినేషన్ల చివరి తేదీ అయిన 29 ఉదయం వరకు చర్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిని ఎంపిక చేయడంలో తలమునకలై పోవడం వల్ల వార్డులలో పోటీ చేయడానికి అభ్యర్థులను ఎంపిక చేయడంలో అలసత్వం వహించారని....ఈ కారణంగానే 13వ వార్డుకి సిపిఎం మినహా ఏ పార్టీ తరపున నామినేషన్ దాఖలు అవలేదని అందుకే ఫ్రీ హిట్ వచ్చిందని ప్రజలు చర్చించుకుంటున్నారు.ఆదివారం నామినేషన్ వేసిన అభ్యర్థుల ధ్రువపత్రాలను పరిశీలించి ఉపసంహారణల గడువు అనంతరం మూడవ తారీఖున పోటీలో ఉండే అభ్యర్థుల వివరాలను ప్రకటించనుండగా చర్ల మండలంలో రాజకీయం ఏ రంగు మారుతుందో తెలియాలంటే వేచి చూడాల్సిందే.

# బిజెపి ఓట్ చోరీని ఖండించండి



### జిల్లా మైనారిటీ కార్యదర్శి ఎండి ఇబ్రహీం

**ఇల్లందు ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్)**

పట్టణంలోని నెంబర్ 2 బస్తీ ఏడవ వార్డులో ఆదివారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండి ఇబ్రహీం ఆధ్వర్యంలో బిజెపి ఓటు చోరీ నీ ప్రతి ఒక్కరు ఖండించాలని ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు.కేంద్ర ప్రభుత్వం బిజెపి పార్టీ దోచుకున్నటు వంటి ఓట్ చోరీ కార్యక్రమంలో విస్తృతంగా పాల్గొని వార్డులోని ప్రజలకు బిజెపి పార్టీ చేసిన ఓట్ చోరీ లాంటి దుర్మార్గపు చర్యలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాహుల్ గాంధీ గారి చొరవతో బిజెపి పార్టీ ప్రజలకు చేస్తున్న అన్యాయాన్ని వివరించారు. వారి దుర్మార్గపు చర్యలను ఎండగట్టి ఓట్ చోరీ నుండి ప్రజలకు విముక్తి కలిగిస్తామని ఓటరు మహాశయులకు ప్రతి గడపగడపకు తిరుగుతూ బిజెపి చేస్తున్నటువంటి దుర్మార్గపు పాలన గురించి స్పష్టంగా తెలియజేస్తూ వారి నుంచి సంత కాల సేకరణ చేశారు. కార్యక్రమాన్ని దిగ్విజయంగా ముందుకు నడిపిస్తున్నటు వంటి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ కార్యదర్శి ఇబ్రహీం తోపాటు ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపగాని రాజు గౌడ్, మారగాని శ్రీనివాస్, వెంకన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కనికరించని కార్పొరేట్ మెడికల్ బోర్డు

(మొదటిపేజీ తరువాయి)

సింగరేణి సంస్థలో అనారోగ్యంతో బాధపడుతున్న అర్హులైన కార్మికులకు సింగరేణి కార్పొరేట్ మెడికల్ బోర్డు కారుణ్య నియామకాలు అందని ద్రాక్షగా మారిందనే చెప్పాలి. ఇదేకోవలో ఇల్లందు పట్టణానికి చెందిన సయ్యద్ మహబూబ్ జానీ సత్తుపల్లి జేవీఆర్ ఓసీ2లో జనరల్ మజ్దూర్గా(హెల్పర్) సింగరేణిలో విధులు నిర్వహిస్తున్నాడు. ఇతను గతమూడు ఏళ్లుగా దీర్ఘకాలిక ఆస్తమా వ్యాధితో బాధపడుతున్నాడు. వైద్య పరీక్షల నిమిత్తం కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ కు వెళ్లగా విధుల నుండి అన్ఫిట్ చేశారు. రెండేళ్లుగా ఆస్తమా పేరిట మందులిస్తూ విధులకు అనుమతించక పోగా మెడికల్ బోర్డుకు సైతం అవకాశం ఇవ్వడం లేదని బాధిత కార్మికుడు సయ్యద్ మహబూబ్ జానీ సూర్య ప్రతినిధికి తన ఆవేదన వెళ్లగక్కాడు. సర్ఫేస్లో సైతం విధులకు అనుమతివ్వడం లేదని మెడికల్ కు కూడా మొండిచేయి చూపించడంతో నెలవారి ఈఎంఐలు కట్టలేక ఇంట్లో ఆర్థిక పరిస్థితి దిగజారిందని బాధిత కార్మికుడు తన గోడు వెళ్లబోసుకున్నారు. ఒకపక్క జీతభత్యం లేక మరోపక్క మెడికల్ బోర్డుకు అవకాశం ఇవ్వకపోవడంతో తీవ్రనిరాశతో హైకోర్టుకు అప్పీలు చేయడం జరిగిందన్నారు. హైకోర్టు న్యాయమూర్తి తన అప్లికేషన్ పరిగణలోకి తీసుకొని 4వారాల్లో సమస్య పరిష్కరించాలని ఉత్తర్వులు జారీచేశారని ఆ ఉత్తర్వులతో తాను వైద్యపరీక్షల నిమిత్తం కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ కు హాజరవగా ఆనాటి సీఎంఓ పన్నెం సుజాత వైద్యపరీక్షలు నిర్ధారించి సిక్ లిస్టులో పెట్టి జీతం లేకుండా మెడికల్ బోర్డుకు సలహా ఇచ్చిందని తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో యాజమాన్యం మొండివైఖరి ఆలోచనలతో తనకు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిందని సింగరేణి కంపెనీ ద్వారా ఖమ్మంలోని ఆరోగ్య హాస్పిటల్లో అవడం జరిగిందని బ్రెయిన్ స్ట్రోక్ ద్వారా పక్షవాతం వచ్చి మంచానికే పరిమితమయ్యానని బాధిత కార్మికుడు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మహబూబ్ జానీ విషయంలో కార్మిక సంఘాలు తమపక్షాన తమ హక్కుల సాధనకై పోరాటంలో పూర్తిగా విఫలమయ్యాయని తోటి కార్మికులు సైతం పేర్కొంటున్నారు. సింగరేణిలో మెడికల్ బోర్డు బర్నింగ్ టాపిక్ అని అటువంటిది మెడికల్ బోర్డు నిర్వహణలో యాజమాన్యం, బోర్డు వైఖరిపై ప్రశ్నించడంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు నూరుశాతం విఫలమయ్యారని కార్మికులు ఎద్దేవ చేస్తున్నారు. చందాలు అంటూ తమవద్దకు వచ్చే కార్మిక నాయకులు సమస్య అంటే మాత్రం ఆమడ దూరాన ఉండటం విడ్డూరంగా ఉందని, గతంలో బిఆర్ఎస్ హయంలో ఆనాటి సీఎం కేసీఆర్ సింగరేణిలో వారసత్వ ఉద్యోగాలు కార్మికుల హక్కని అందుకోసం 18రకాల వ్యాధులను మెడికల్ బోర్డులో చేర్చి సముచితంగా ఆలోచన చేశారని కానీ అంతకంటే మెరుగైన మెడికల్ బోర్డు అందిస్తామన్న కాంగ్రెస్ సర్కార్ కార్మిక సమస్యలను పూర్తిగా విస్మరించిందని కాంగ్రెస్ చేస్తున్న చేస్తున్న మెరుగు అంటే ఇదేనా అంటూ సింగరేణి కార్మికులు అంతర్గతంగా చర్చించుకుంటున్నారు. మెడికల్ కార్పొరేట్ బోర్డుకు మంగళం పాడేలా నేటి కాంగ్రెస్ పాలన ఉందని కార్మికులు దుయ్యబడుతున్నారు. కార్మిక సమస్యల పరిష్కారంలో గుర్తింపు సంఘం పూర్తిస్థాయిలో విఫలం అయిందనేలా కార్మికుల ఆరోపణలు వినిపిస్తున్నాయనే చెప్పాలి. ఎంతోకాలంగా కార్పొరేట్ మెడికల్ బోర్డు నిర్వహించకుండా కాలయాపన చేసి కార్మికులను తీవ్ర నిరాశకు గురిచేసిన యాజమాన్యం ఎట్టకేలకు ఈఏడాది ఇటివలే జరిగిన మెడికల్ బోర్డులో బాధిత కార్మికుడు సయ్యద్ మహబూబ్ జానీని డీప్రమోట్ చేస్తూ మెడికల్ ఇన్వాల్విలేషన్ ఇవ్వకుండా జనరల్ మజ్దూర్ గా హాస్పిటల్ వర్గాలు నిర్ధారించాయని తీవ్ర ఆవేదనకు లోనయ్యారు. 129మందిలో 23మందిని అన్ఫిట్ చేశారని మిగతావారిని సర్ పేస్ లో పనిచేసుకోవాలని సూచించి యాజమాన్య కార్పొరేట్ మెడికల్ బోర్డు మొండిచేయి చూయించిందని ఇది నిజంగా సిగ్గుచేటన్నారు. సింగరేణి సంస్థలో తనకు జరిగిన అన్యాయాన్ని హైకోర్టుకెళ్ళి ప్రశ్నించినందుకే తనను నేడు ఫిట్ చేసారని, గతంలో ఆస్తమాతో బాధపడుతున్న తనను అన్ఫిట్ చేసిన బోర్డు నేడు ఆస్తమాతో పాటు పక్షవాతంతో బాధపడుతుంటే ఫిట్ చేసి సర్ఫేస్లో విధులకు హాజరవ్వాలని అనుమతించడం గమనార్హం. తాను కంపెనీలో జరిగిన అన్యాయంపై హైకోర్టుకు వెళ్లడమే తాను చేసిన తప్పా అని, మెడికల్ బోర్డులో అవకతవకలు జరుగుతున్నాయనేదానికి తన ఉదంతం మరో ఉదాహరణ అని బాధిత కార్మికుడు తెలియజేశారు. కార్మిక సంఘాలు సైతం తన సమస్యను ఏనాడు పట్టించుకున్నపాపాన పోలేదని గుర్తింపుసంఘం సైతం తన సమస్యకు పరిష్కారం చూపలేదని ఇకనైనా తనకు జరిగిన అన్యాయంపై కార్మిక సంఘాలు ఐక్యంగా కృషిచేసి తనకు న్యాయం చేయాలని బాధిత కార్మికుడు సయ్యద్ మహబూబ్ జానీ వేడుకుంటున్నాడు. సింగరేణి యాజమాన్యం, సంబంధిత మెడికల్ బోర్డు అధికారులు ఇకనైనా స్పందించి మహబూబ్ జానీకి ఇన్వాలిడేషన్ చేస్తారేమో చూడాలి మరి.




**ఆస్తమా, పక్షవాతంతో బాధపడే కార్మికులకు ప్రత్యేకమైన మెడికల్ బోర్డు ద్వారా రూ 5లక్షల రూపాయలు యాజమాన్యం అందిస్తుంది. సీఎంఓతో మాట్లాడి బాధిత కార్మికుడికి న్యాయం జరిగేలా చూస్తా.**

-కే.సారయ్య ఏఐటీయూసీ కేంద్రకమిటీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ




**పక్షవాతంతో బాధపడుతున్న మహబూబ్ జానీ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కారానికి కృషిచేస్తాం**

-జే.వెంకటేశ్వర్లుప్రాతినిధ్య సంఘం ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు

---



## వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**

టేకులపల్లి మండల కేంద్రంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నూతన కమిటీ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు గా తౌడోజు. బిక్షమయ్య, నోముల .భాస్కరాచారిలను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గత కార్యవర్గ కమిటీని కొనసాగించారు. ఎన్నికైన కమిటీ సభ్యులు బ్రహ్మంగారి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో టేకులపల్లి విశ్వబ్రాహ్మణులు ధర్మపురి వీర బ్రహ్మచారి, చంద్రగిరి రాధాకృష్ణ, కట్టుకోజ్వాల సురేష్ , చిలకమర్రి రామకృష్ణ, అన్నవరపు వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి బ్రహ్మచారి, ఉరిమెల్ల యాదాచారి, ఆకారపు స్వప్న, గుంతోజు కృష్ణ, వజ్రాల పరిపూర్ణ చారి, మోత్కూరి



రామాచారి, గజ్జల రామ్మోహన్ చారి, వెనగంటి రవీందర్, బౌరోజు బిక్షమయ్య, పంతంగి శ్రీను,నోముల భానుచందర్ ,పర్వతపు ఉపేంద్ర చారి ,గజ్జల శ్రీరామ్మూర్తి, తోడోజు వెంకన్న,రాపాక జగన్, గజ్జల శంకరాచారి, మోత్కూరి సతీష్, ఉరిమెళ్ళ భరత్, రాపాక వాసు, చిలకమర్రి రామ్ బ్రహ్మచారి, శంకరాచారి, హయగ్రీవ చారి, అక్కినపల్లి యాకంబ్రచారి, రాపాక వాసు, గద్దోజు రమేష్, కాగితాల వెంకటరమణ, వీరాచారి, బ్రహ్మయ్య, ఈశ్వరయ్య, తౌడోజు సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## మాజీ ఎమ్మెల్యే మెచ్చా ఆధ్వర్యంలో బిఆర్ఎస్ లో చేరిన 30కుటుంబాలు

**అశ్వరావుపేట టౌన్,సూర్య(మేజర్ న్యూస్)**

మండలపరిధిలోని అనంతారం గ్రామంలో అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన సుమారు 30కుటుంబాలు ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మెచ్చా వారందరికీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో బానోత్ రత్న కిషోర్,నూనావత్ అనూషా దేవి,బానోత్ రాము, భూక్యా మిటియా,కాక వెంకటేష్, శేఖర్ పాయం, ప్రసాద్, మూర్తి, తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా మెచ్చా మాట్లాడుతూ మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మాటలకే పరిమితమైందని, ప్రజల సంక్షేమాన్ని, అభివృద్ధినీ గాలికి వదిలేశారని, కాంగ్రెస్ వల్ల ఒరిగేది ఏం లేదని, స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలోని అన్ని పంచాయతీల్లో బిఆర్ఎస్ గెలవబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జుజ్జూరి వెంకన్నబాబు, మాజీ జడ్పీటీసీ సున్నం నాగమణి,ప్రకాష్ రావు,మోహన్ రెడ్డి, చందా లక్ష్మీనరసయ్య గూడవర్తి వెంకటేశ్వరరావు, నారం శేఖర్, మిండ దుర్గారావు,బరగడ కృష్ణ,కొప్పుల రాంబాబు, పద్దం శ్రీను,సొమ్ము, మోటూరి మోహన్, అశోక్, తదితరులు ఉన్నారు.

---

## టేకులపల్లిలో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**

మండల కేంద్రమైన టేకులపల్లిలో జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో రౌడీ షీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలని, ఇల్లందు డీఎస్పీ చంద్రబాను, సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్ఐ ఆలకుంట రాజేందర్ లు ఆదివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఎన్నికల కోడ్, శాంతిభద్రతల పరిరక్షణలో, భాగంగా మండలంలోని రౌడీషీటర్లకు, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు కానీ విద్వేష పూరిత గొడవలు, పాత కక్షలు లాంటివి, పునరావృతం చేయకుండా, సత్ప్రవర్తన కలిగి ఉంటే వారిపై, ఉన్న పాత కేసులు తీసివేసేందుకు, కృషి చేస్తామని వారు తెలిపారు. గ్రామీణ స్థాయి నుండి మండల స్థాయి వరకు ,శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే, ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్ ఐ ఆలకుంట రాజేందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## రూ 1కోటి విలువైన గంజాయి పట్టివేత : డి.ఎస్.పి.

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**
కొత్తగూడెం, ఇల్లందు ప్రధాన జాతీయ రహదారిలోని టేకులపల్లి మండలంలో సుమారు కోటి రూపాయలు విలువగల గంజాయి పట్టివేసిన సంఘటన. ఆదివారం టేకులపల్లి పోలీస్ స్టేషన్ లో సిఐ బత్తుల. సత్యనారాయణ చాంబర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇల్లందు డిఎస్ పి చంద్ర బాను వివరాలు వెల్లడించారు. టేకులపల్లి మండలంలోని సాయన్నపేట ,క్రాస్ రోడ్డు సమీపంలో మూల మలుపు వద్ద, టేకులపల్లి పోలీసులు శనివారం సాయంత్రం వాహనాలు తనిఖీలు చేస్తుండగా , ఏపీ. 31 డిఏ .4 55 4 నెంబర్ గల మారుతి కార్ లో 100 గంజాయి ప్యాకెట్లు, కారు డిక్కీలో ఉన్నట్లు గుర్తించి పట్టుకున్నట్లు తెలిపారు. 1999.673 కేజీల, 100 ప్యాకెట్ల గంజాయి విలువ రూ.99లక్షల 83వేలు ఉంటుందని తెలిపారు. పట్టుబడిన గంజాయి ఆంధ్ర, ఒడిస్సా బార్డర్ నుండి , రాజస్థాన్ కు తరలిస్తున్నారని తెలిపారు. ఒడిస్సా నుంచి రాజ స్థాన్ తరలిస్తున్న లాల్ సింగ్ చౌహన్ ను అదుపులోనికి తీసు కొని, కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు. లాల్ సింగ్ చౌహన్ పై ఇదివరకు మూడు కేసులు ఉన్నాయని తెలి పారు. విలేకరుల సమావేశంలో టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ, టేకులపల్లి ఎస్ ఐ. ఆల కుంట రాజేందర్, బోడ్ ఎస్ఐ పి శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## దశ దిన కార్యక్రమంలో పాల్గొన్న కోనేరు చిన్ని

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)**
మండలపరిధిలో చెందిన సీనియర్ బిఆర్ఎస్ నాయకులు వై.రమణమూర్తి నాయుడు (డిష్ నాయుడు) తల్లి పైడితల్లి దశ–దిన కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ(చిన్ని) పాల్గొని నివాళుల ర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యడవల్లి కృష్ణ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నూకల రంగారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రవి రాంబాబు,ఐకి సత్యనారాయణ,మండల కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నాయకులు,కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ బరిలో మోకాళ్ళ శేఖర్



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**
రామంజిగూడెం గ్రామ అభివృద్ధే లక్ష్యంగా,గ్రామ ప్రజలకు క్షేమం కోసమే సర్పంచ్ బరిలో ఉంటానని కాంగ్రెస్ పార్టీ మండల కిసాన్ అధ్యక్షులు మోకాళ్ళ శేఖర్ పేర్కొన్నారు. ఆదివారం సూర్య ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ 2009 నుండి వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ హయాంలో ముఖ్యమంత్రిగా గెలిచినప్పటి నుంచి రాజకీయాల్లోకి వచ్చి ప్రజల వెన్నంటే ఉండి పనిచేశామని అప్పటినుండి రాజకీయాల్లో క్రియాశీలగా నాయకుడిగా పనిచేస్తూ ప్రజలతో మమేకమయ్యారు. పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గెలుపు కోసం విశేషమైన కృషి చేశానన్నారు. గ్రామములో ప్రజల పూర్తి మద్దతు నాకే ఉందని, ఏ సర్వేలో చూసిన నా గెలుపు నల్లేరు మీద నడేకనని ప్రజలు అంటున్నారని, గ్రామ ప్రజల క్షేమం కోరే వ్యక్తి అభివృద్ధి కోసం పాటుపడే వ్యక్తి మీరేనని ఏ నోట విన్న గ్రామంలో వినపడుతుందని తెలిపారు.

# ఉద్యోగవిరమణ పొందిన ఏజియం ఐఈడీ గిరిధరరావు

-ఘనంగా సన్మానించిన జీఎం

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)**
సింగరేణి ఇల్లందు ఏరియాలో పనిచేస్తున్న ఏజియం ఐఈడి గిరిధర రావు పదవీ విరమణ కార్యక్రమం ఆదివారం స్థానిక జియం కార్యాలయంలో జరిగింది. ఈ మేరకు జియం, వి.కృష్ణయ్య, ఇతర ఉన్నతాధికారులు ఘనంగా సన్మానించీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భముగా ఏరియా జియం మాట్లాడుతూ..గిరిధర్రావు సింగరేణి సంస్థలో వివిధ హోదాలలో పనిచేశారని వారుచేసిన సేవలు మరువలేనివని అంకితభావంతో పనిచేసి అందరిమన్నలను పొందారని వారి శేషజీవితం సుఖమయంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో యస్వోటు జియం రామస్వామి, ఏరియా ఇంజినీరు ఆర్వీ నరసింహరాజు, డీజీఎం పర్సనల్ అజ్మీర తుకారాం, డీజీఎం ఐఇ ప్రభాకర్రావు, అధికారుల సంఘం చిన్నయ్య, గుర్తింపుసంఘం లచ్చిరం, ప్రాతినిధ్య సంఘం జే.వెంకటేశ్వర్లు, జియం కార్యాలయ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# ప్రేమ విఫలం... యువతి ఆత్మహత్య



**అశ్వరావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)**
ప్రేమ విఫలమవడంతో ఒక యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదివారం స్థానికంగా జరిగింది.పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం అశ్వరావుపేట నందమూరి కాలనీకి చెందిన నక్కల నక్షత్ర (19) అనే యువతి గత రెండు సంవత్సరాలుగా తన బంధువు సింహాద్రి అనే యువకుడిని ప్రేమిస్తుంది. అయితే గత రెండు నెలలుగా సింహాద్రి ఆమెతో దూరంగా ఉంటూ, తాను ప్రేమించడం అసంభవం అని, పెళ్లి చేసుకోనని చెప్పడంతో నక్షత్ర తీవ్ర మనస్థాపానికి గురైంది.ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం తన ఇంట్లో ఫ్యాన్కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృత యువతి తల్లి శుభకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై అఖిల కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పంచాయతీ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థులను గెలిపించండి

- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నరేంద్ర కుమార్



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)**
స్థానిక పంచాయతీ ఎన్నికల్లో సిపిఐ పార్టీ తొ కలసి వచ్చే పార్టీలతొ పొత్తులు ఉంటాయని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ అన్నారు.ఆదివారం స్థానిక ఏవిఆర్ ఫంక్షన్ హాల్ లో బెజవాడ సీతయ్య అధ్యక్షతన జరిగిన మండల సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో చంద్ర నరేంద్ర కుమార్ మాట్లాడుతూ దేశంలో కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కీలకపాత్ర వహిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సిపిఐ పార్టీ సహకారంతొనే కాంగ్రెస్ అధికారంలొకి వచ్చిన విషయాన్ని గుర్తుచేసారు. పంచాయతీ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థులను ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకోవడం వల్ల ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు.జూలూరుపాడు మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీల్లో సిపిఐ తొ కలిసివచ్చే పార్టీలతో పొత్తు పెట్టుకుని ఎన్నికల్లో పోటీ చేస్తుందని నరేంద్ర కుమార్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు,సహాయ కార్యదర్శి షేక్ నాగుల్ మీరా, యల్లంకి మధు, సిరిపురం వెంకటేశ్వర్లు, పొన్నెకంటి వెంకటేశ్వర్లు,గుండెపిన్ని మధు, తూము కోటయ్య, వల్లమల సామేలు, గార్లపాటి వీరభద్రం, పాలేపు ప్రభాకర్, భూక్య శంకర్, ఉదారి నాగయ్య పాల్గొన్నారు.

# బోగస్ పత్రాలతో నామినేషన్లు



–జిఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ

చర్ల, సూర్య (మేజర్ న్యూస్)– స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో కొందరు అభ్యర్థులు బోగస్ ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలతో నామినేషన్లు దాఖలు చేశారని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ ఆరోపించారు. ఆదివారం చర్ల మండల కేంద్రంలో పూనెం వరప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాయం సత్యనారాయణ మాట్లాడుతూ చర్ల మండలం లింగాపురం గ్రామపంచాయతీలో లంబాడీ సామాజిక వర్గానికి చెందిన మహిళ కాంగ్రెస్ పార్టీలోని ఒక వర్గం అండదండలతో సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేయడం ఆదివాసీల ఆత్మగౌరవాన్ని ప్రశ్నించే విధంగా ఉన్నదని మండిపడ్డారు.లంబాడీలకు వ్యతిరేకంగా ఆదివాసీలు ఉద్యమాలు చేస్తున్న తరుణంలో కాంగ్రెస్ నాయకుల ఈ చర్య ఆదివాసీలను కించపరిచే విధంగా ఉన్నదని అన్నారు. సదరు నిర్ణయాన్ని కాంగ్రెస్ నాయకులు పునః పరిశీలన చేసుకోవాలన్నారు. చర్ల మేజర్ గ్రామపంచాయతీలోని కొన్ని వార్డులలో బోగస్ ఎస్టీ సర్టిఫికెట్లతో రిజర్వ్ స్థానాల్లో నామినేషన్ దాఖలు చేశారని విషయం తమ దృష్టికి వచ్చిందని,ఆ విషయాలపై పూర్తిగా విచారించి తదుపరి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో జిఎస్పి నాయకులు ఇర్పా ప్రకాష్,ఎలకం ఆదినారాయణ,రేగా ఆంధ్రయ్య తదితరులు పాల్గొన్నారు.



## పదవి విరమణ పొందిన ఉద్యోగికి కార్మికులు, అధికారుల ఘనసన్మానం

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)**
సింగరేణి ఇల్లందు ఏరియా సిహెచ్ పి లో జనరల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న హేమంత్ కుమార్ ఆదివారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా కార్మికులు, అధికారులు హేమంత్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన సన్మానసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎఈఈ గంగాధర్ హేమంత్ కు పూల మాలలు వేసి శాలువాతొ సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణిలో హేమంత్ 1989లొ విధుల్లో చేరి 36సంవత్సరాల సర్వీస్ మొత్తం అంకితాభావంతో పనిచేసారని సర్వీస్ మొత్తంలో ఎటువంటి రిమార్కు లేకుండా సర్వీస్ పూర్తిచెసారని కార్మికులు, అధికారులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి ఎండి.నజీర్ అహ్మద్, ఎల్.మణి, రవీందర్, పిట్ కార్యదర్శి నూనె శ్రీనివాస్, ప్రాతినిధ్య సంఘం డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఎస్డీ మహబూబ్, దాట్ల శ్రీకాంత్, బట్టు రవి, ముకేష్ పాసి, జర్పుల నరేష్, కొంటు వీరస్వామి, ప్రవీణ్ కుమార్, మేఘరాజ్, మందాల సమ్మయ్య, విజయ్, శ్రీనివాస్, మరియ, హేమంత్ కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## బటర్ ఫ్లై చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రగ్గుల పంపిణీ



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)**
హైదరాబాద్ బటర్ ఫ్లై చారిటబుల్ ట్రస్ట్ వారి సహకారంతో, సామాజిక కార్యకర్త రూప్లా నాయక్ ఆధ్వర్యంలో పాల్వంచ మండలం బంద్రుగొండ గ్రామపంచాయతీ పరిధిలోని కోయగట్టు, చిరుతా నుపాడు గ్రామాల్లో నివసిస్తున్న ఆదివాసీ గిరిజన 70 కుటుంబాల మహిళలకు రగ్గుల పంపిణీ కార్యక్రమం ఆదివారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బటర్ ఫ్లై చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు నీలేష్ ఇండియన్ హాజరై, గ్రామ మహిళలకు రగ్గులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం కోసం ట్రస్ట్ నిరంతరం సేవా కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బటర్ ఫ్లై చారిటబుల్ ట్రస్ట్ టీం సభ్యులు, గ్రామస్తులు, యువజనులు తదితరులుపాల్గొన్నారు.



# కాంగ్రెస్‌లో భారీ చేరికలు





**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)**
అశ్వారావుపేట మండలంలోని కావడి గుండ్ల గ్రామపంచాయతీలో టిడిపి, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన సుమారు 350 కుటుంబాలు కుంజ బుచ్చి రాజు ఆధ్వర్యం ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జరే ఆదినారాయణ కొత్తగా పార్టీలో చేరిన కార్యకర్తలకు సాదర స్వాగతం పలికి, వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనం తరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆశయాలను నెరవేర్చే పార్టీగా కాంగ్రెస్ కొనసాగుతోందని, అభివృద్ధి, సంక్షేమమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.కావడి గుండ్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధిక్యం మరింత బలపడిందని స్థానిక నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఎన్నికల నామినేషన్ ప్రక్రియలను పరిశీలించిన ఎలక్షన్ ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్

**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)**
జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా నామినేషన్ మరియు స్క్రూటినీ ప్రక్రియల పారదర్శక నిర్వహణను సమీక్షించేందుకు ఎలక్షన్ ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్ లావణ్య ఆదివారం పలుమండలాల్లో పర్యటించారు.దీనిలో భాగంగా చంద్రుగొండ మండల పరిధిలోని రావికంపాడు, చంద్రుగొండ, దామరాచర్ల, గానుగపాడు గ్రామపంచాయతీలతో పాటు చూంచుపల్లి మండలం పరిధిలోని విద్యానగర్ కాలనీ, 3 క్లైన్, 4 క్లైన్ గ్రామపంచాయతీలలో నామినేషన్ స్వీకరణ ప్రక్రియను ఆమె ప్రత్యక్షంగా పరిశీలించారు. అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణ, ధృవీకరణ, దస్త్రాల పరిశీలన వంటి కార్యక్రమాలు ఎన్నికల మార్గదర్శకాలకు అనుగుణంగా జరుగుతున్నాయా అనే అంశాలను ఆమె అధికారులు ద్వారా వివరంగా తెలుసుకున్నారు.అనంతరం భూర్గంపహాడ్ మండలం పరిధిలోని మొరంపల్లి బంజార, భూర్గంపహాడ్, నాగినేని ప్రోలు గ్రామ పంచాయతీలలో నిర్వహించిన స్క్రూటినీ ప్రక్రియను కూడా పరిశీలించి, ఎన్నికల సంబంధిత నిబంధనలు, షెడ్యూల్ ప్రకారం విధులు ఖచ్చితంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీఓలు, ఎంపీవోలు, ఎన్నికల బృంద సభ్యులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ హాస్పిటల్ లో విజయవంతంగా

# ఆర్థోస్కోపిక్ కీ హోల్ సర్జరీలు

**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)**
కొత్తగూడెం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో మొదటిసారిగా ఆర్థోస్కోపిక్ కీ హోల్ సర్జరీలు జరిగాయి. భద్రాచలం కు చెందిన 26వ సంవత్సరాల ఎన్. ఠాగూర్ మరియు కొత్తగూడెం కి చెందిన వివాహిత మహిళ 35 సంవత్సరాల టి.స్రవంతి వేరువేరు సందర్భాలలో తమ కుడి మోకాలికి దెబ్బ తగిలి వైద్యం కొరకు కొత్తగూడెం జనరల్ హాస్పిటల్ లో ఆర్థోపెడిక్ డాక్టర్లను సంప్రదించారు. వారు తగిన వైద్య పరీక్షలు నిర్వహించి ఇద్దరు పేషెంట్లకు ఏ సి ఎల్ లిగమెంట్ పూర్తిగా దెబ్బ తినిందని నిర్ధారించారు వారికి నవంబర్ ఒకటో తారీకు ఆర్థోపెడిక్ వైద్య బృందం హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్ నరసింహారావు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాజేష్, అనస్థటిస్ట్ డాక్టర్ రమేష్,స్టాఫ్ నర్స్ రాజేష్ మరియు వేద



బృందం అధునాతన ఆర్థోస్కోపిక్ కీ హోల్ సర్జరీ (ఆల్ ఇన్సెడ్ టెక్నిక్) ద్వారా ఏసీఎల్ లిగమెంటు శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించారు.ఇద్దరు పేషెంట్లు పూర్తిగా కోలుకొని ఆరోగ్యంగా నడవడం ప్రారంభించారు.ఇలాంటి అధునాతన శస్త్ర చికిత్సలు కొత్తగూడెం జనరల్ హాస్పిటల్ లో నిర్వహించడానికి తమ పూర్తి సహకారం అందించిన కలెక్టర్ జితేష్ పాటిల్కి, సూపరిండెంట్ ఎం రాధా మోహన్, ప్రిన్సిపల్ ఎం శ్రీహరి రావు కు వైద్య బృందం తమ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.





# జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా ఆనంతుల లక్ష్మీనారాయణ ఎన్నిక

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)**

కొత్తగూడెం కూలి లైన్ లో గాన ఖెమిస్ట్ భవన్ లో కైవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం ఎన్నికలు నిర్వహించినట్లు ఎన్నికల అధిరకారి పసునూతి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ ఎన్నికలో జిల్లా కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా అనంతుల లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి గా దూలం నటరాజ్, అసోసియేట్ అధ్యక్షునిగా గొట్టిముక్కుల మహేందర్, కోశాధికారి గా పుట్ట లింగమూర్తి, ఉపాధ్యక్షులుగా బేతి రమేష్, కొండి పద్మజ, కొండ సర్వేశ్వర రావు, వేముల మురళి, ఆర్గనైజింగ్ సెక్రటరీలు గా బాతాల వెంకటేశ్వర్లు, పెంటి సురేష్ కుమార్, దాసరి సమ్మయ్య, పొరండ్ల శ్రీనివాస రావు, ఆర్గనైజేశనల్ సెక్రెటరీ గా పసునూతి వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రెటరీలు గా వన్నాల విద్యాసాగర్, మెర్గు ఉమా శంకర్, లలిత లక్ష్మీ, పబ్లిసిటీ సెక్రేటరి గా దిగిదారి రాము కార్యవర్గ సభ్యులుగా బీంగి గోపాల్, పాశికంటి గాయత్రి లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్వతంత్ర దినోత్సవం సందర్భంగా వ్యవసాయ మంత్రి , జిల్లా కాలెక్టర్ జితెశ్ బి. పాటిల్ ల నుండి ఉత్తమ జిల్లా అధికారిగా ప్రశంసా పత్రం అందుకున్న గొట్టిముక్కుల మహేందర్, ఉత్తమ ఉద్యోఊగులుగా ప్రశంసా పత్రాలు అందుకున్న ఆనంతుల లక్ష్మీ నారాయణ, బేతాళ వెంకటేశ్వర్లు, దిగిదారీ రాము లను నూతన సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా అనంతుల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పెద పద్మశాలీల అభివృద్ధికి సంఘ సభ్యులు తమవంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అంధించాలని ఉద్యోగులు ప్రభుత్వ పథకాలు పెద ప్రజలకు అందేలా కృషి చేయాలన్నారు. పెద విద్యార్థుల ఉన్నత చదువులకు ఆర్థికంగా సహాయ సహకారాలు అందించాలని, ప్రతీ నెలలో కనీసం రూ 500 ల చేనేత వస్త్రములు కొనుగోలు చేయాలని, ప్రతీ సోమవారం అందరూ చేనేత వస్త్రములు ధరించి చేనేత కార్మికులకు చేయుత ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల కార్యక్రమం లో జిల్లా సంఘ సభ్యులు, చిప్ప వెంకట రమణ, పుట్ట శంకరయ్యా తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఈత పోటీలకు ఉభయ జిల్లాల జుట్టు సిద్ధం..

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-**

ఈనెల 8, 9 తేదీ లలో అదిలాబాద్ జిల్లాలో జరుగు రాష్ట్ర స్థాయి ఈత పోటీలకు జిల్లా జట్టును ఎంపికలను రుద్రంపూర్ లోని స్విమ్మింగ్ పూల్ లో ఆదివారం నిర్వహించారు. ఈ వివరాలను ఉభయ జిల్లాలస్విమ్మింగ్ అసోసియేషన్ కార్యదర్శి హనుమంత రాజు ఒక ప్రకటనలో తెలియజేశారు. గ్రూప్ 1 లో సాయి శ్రీ వత్సవ్, ఆశిష్ వోల్సన్, చైతన్య, గ్రూప్ 2లో భగవత్,శశిరామ్, అధ్యాన్ సాయి తేజా, గ్రూప్ 3 లో మోక్ష, ప్రతీక్ సింగ్, భవిష్, సాయి శ్రీధవ్, వెంకట రేశ్వంత్, గర్ల్స్ గ్రూప్ 3 లో దీడిప్య సాయి, ఝాన్విక లు సెలెక్ట్ అయ్యారు. వీరిని స్విమ్మింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లక్ష్మీనరసింహా, ట్రెజరర్ పోస్ నెట్, కోచ్ లు సంధ్యారాణి, శ్యాముల్ సామంత్, కమిటీ మెంబర్ రాంబాబు, నరహరి రాజు అభినందించారు.





# అంకితభావంతో పనిచేసి ఆదర్శంగా నిలిచిన ఉపాధ్యాయినివిష్ణు ప్రియ

- ఉద్యోగ విరమణ సభలో బొద్దుల శ్రీనివాస్

**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**

విద్యార్థులను తీర్చిదిద్ది ప్రయోజకులను చేయాలన్నదే , విష్ణు ప్రియ తపన, లక్ష్యమని,అంకితభావంతో పనిచేసి విద్యార్థి లోకానికి ఆదర్శంగా నిలిచారని సింగరేణి హై స్కూల్ హెడ్మాస్టర్ బొద్దుల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పాఠశాలలో జరిగిన ఉద్యోగ విరమణ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉత్తమ ఉపాధ్యాయురాలుగా జాతీయ, రాష్ట్ర అవార్డులను సొంతం చేసుకున్న విష్ణు ప్రియ విద్యార్థి లోకానికి ఆదర్శమన్నారు. సింగరేణి పాఠశాలలో సామాన్య శాస్త్ర ఉపాధ్యాయిని ఏం. విష్ణు ప్రియ పనిచేశారని, జన్మతో ఉపాధ్యాయ వృత్తిలోకి వచ్చినవారు నిజమైన ఉపాధ్యాయులని అలాంటి కోవలో చెందినవారు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ గ్రహీత విష్ణు ప్రియ అని కొనియాడారు. విద్యార్థులకు వారు చేసిన సేవలు సింగరేణి పాఠశాలలో సాధించిన ఉత్తమ జాతీయ రాష్ట్ర అవార్డులు సింగరేణి సంస్థకి గర్వకారణమని అన్నారు. ఇలాంటి ఉపాధ్యాయులను కోల్పోవడం బాధాకరమైనప్పటికీ ఉద్యోగ స్వామ్యం లో తప్పదని రిటైర్మెంట్ సందర్భంగా ఉపాధ్యాయులు అందరూ కూడా ఉత్తమో ఉపాధ్యాయులుగా కావడానికి ఆమె బోధన పట్టిమని అనుసరించాలని పిలుపునిచ్చారు. రిటైర్మెం ట్ అనంతరం వారు ఆయురారోగ్యాలతో విరజిల్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల స్టాప్ సెక్రెటరీ ఏ శ్రీనివాసరావు, సీనియర్ ఉపాధ్యాయులు నర సమ్మ, రవీందర్ స్కౌట్ మాస్టర్ మహేష్, ఎన్సిసి ఆఫీసర్ రాజా గౌడ్, క్యాడేట్స్, విద్యార్థిని విద్యా ర్థులు బంధుమిత్రులందరూ పాల్గొన్నారు.



# అభిమానుల సమక్షంలో లేళ్ల వెంకటరెడ్డి పుట్టినరోజు వేడుకలు

-శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)**

ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి పుట్టినరోజు వేడుకను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. అభిమానుల సమక్షంలో వెంకటరెడ్డి కేక్ ను కత్తిరించారు. పుట్టినరోజు సందర్భంగా వెంకటరెడ్డి ని శాలువా కప్పి సన్మానించి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మాడుగుల నాగరాజు, ముస్లిమ్ మైనార్టీ నాయకులు షేక్ మహబూబ్, మద్దిశెట్టి వంశీ, భూక్యా అమృ నాయక్, సత్యనారాయణ, పురేటి తిరపతిరావు, అజ్మీరా రాంబాబు, కుదురుపాక రామయ్య, మొగరం నాగేశ్వరరావు, ముద్దనూరు బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.





# బీసీల రాజకీయ యుద్ధభేరికి హాజరైన మడత

**ఇల్లందు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం హైదరాబాదులో నిర్వహించిన బీసీ ల రాజకీయ యుద్ధభేరి కి ఇల్లందు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ హాజరయ్యారు. రాజకీయాల కతీతంగా నిర్వహించిన ఈ సభకు వేలాదిమంది బిసి కులస్తులు హాజరయ్యారని వెంకట్ గౌడ్ తెలిపారు. రాజ్యాంగ సవరణ ద్వారా బీసీ రిజర్వేషన్లకు రక్షణ కల్పించాలని, గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను తగ్గించడం సరి అయింది కాదని పలువురు మాట్లాడినట్లు ఆయన తెలిపారు.

# వైద్యుల నిర్లక్షంగానే మా బాబు మృతి

**మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)**

మణుగూరు వంద పడకల ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యంగానే బాబు మృతి చెందారని బాబు తండ్రి శంకర్, కుటుంబ సభ్యులు ఆరోపించారు. పినపాక మండలం భూపాలపట్నం గ్రామానికి చెందిన తోలెం అరుణ ప్రసవం కోసం పినపాక ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లారు. అక్కడి వైద్యులు మణుగూరు ఆస్పత్రికి ప్రిఫర్ చేశారు. దీంతో ప్రసవం కోసం మణుగూరు వంద పడకల ఆసుపత్రికి వచ్చారు. అరుణకు సర్జరీ చేసి ప్రసవం చేయాల్సిన సమయంలో సాధారణ ప్రసవం కోసం ప్రయత్నాలు చేశారని దీంతో శిశువు మృతి చెందిందని శిశువు తండ్రి ఆరోపించారు. అంతే కాకుండా మృతి చెందిన శిశువున గోప్యంగా ఉంచి




ఆక్సిజన్ పెట్టి భద్రాచలం తరలించారని. శిశువును పరీక్షించిన భద్రాచలం డాక్టర్లు మృతి చెంది చాలా సమయం గడిచిందని వెల్లడించారన్నారు. తమ బాబు డాక్టర్ల నిర్లక్ష్యం వలనే మృతి చెందాడని కుటుంబ సభ్యులు ఆరోపించారు.ఈ విషయమై చికిత్స చేసిన డాక్టర్ పద్మను వివరణ కోరగా.. నార్మల్ గా డెలివరీ అయ్యే ఛాన్స్ ( హెడ్ ఆన్ పెరీనియం) ఉన్నప్పుడు ఆపరేషన్ చేయలేమని ఆ స్టేజీలో ఆపరేషన్ చేస్తే తల్లికి ప్రమాదమని తెలిపారు.



# ఘనంగా మంత్రి వివేక్ వెంకటస్వామి జన్మదినోత్సవం

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)**
పట్టణపరిధిలోని జాతీయ మాల విద్యుత్ ఉద్యోగుల అసోసియేషన్ కార్యాలయంలో ఆదివారం రాష్ట్ర కార్మిక మైనింగ్ శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వి. వెంకట స్వామి జన్మదిన వేడుకలను అత్యంత శోభాయమానంగా నిర్వహించారు. మంత్రి చేస్తున్న ప్రజాసేవ, సంక్షేమ కార్యక్రమాలు, యువతను ప్రోత్సహించే విధానం విశేషమైనందున ఆయన అభిమానులు, కేడీపిఎస్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై జన్మదినాన్ని జష్న్‌లా జరిపారు. కేక్ కట్ చేసి, పూలదండలు పెట్టి, ఆయన సేవలు కొనసాగాలని ఆకాంక్షిస్తూ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ మంత్రి గడ్డం వెంకట స్వామి నిరంతరం కార్మికులకు, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి, మైనింగ్ కార్మికుల సంక్షేమానికి గణనీయమైన కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించే నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో కేడీపి ఎస్ జాతీయ అధ్యక్షుడు బూర్గుల విజయభాస్కర్ రావు, బీటీపీఎస్ ఉద్యోగి కచ్చా రమేష్, వేమూరి సంపత్, బొజ్జ కిరణ్, ఎర్ర సంజయ్, విల్సన్, బూర్గుల వరుణ్ ప్రసాద్, టిల్లు, గౌతమ్, చిన్న పండు తదితరులు పాల్గొన్నారు.



# దొంగిలించబడిన ఫోన్లు రికవరీ

**మణుగూరు ఆర్ సి /పినపాక,సూర్య(మేజర్ న్యూస్)**
– పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన మొబైల్ ఫోన్లను సీఈఐఆర్ ( సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిఫై రిజిస్టర్) సేవల ద్వారా రికవరీ చేసి బాధితులకు ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సైబర్ క్రైమ్ ఆధ్వర్యంలో పోలీసు కమాండ్ కంట్రోల్ లో రికవరీ చేసిన మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న ఇంటర్ విద్యార్థులకు అందజేయడం జరిగిందని తెలిపారు. అనంతరం సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. వారి వారి మొబైల్ ఫోన్లను వారికి పోలీస్ స్టేషన్లో అందజేశారు.

# దమ్మపేట మండలంలో ఊపందుకున్న నామినేషన్‌ల జోరు..

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)**
డిసెంబర్ 14వ తేదీన జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల సమరానికి వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు నామినేషన్లు వేయడానికి రంగం సిద్ధం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం నామినేషన్లు దాఖలు చేసే మొదటి రోజున మండలంలో పలు గ్రామపంచాయతీలకు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. దమ్మపేట గ్రామపంచాయతీ గాను( రెండు సర్పంచ్లు) ఒక వార్డు సభ్యుడు, మొద్దుల గూడెం గ్రామపంచాయతీకి ఒక వార్డు సభ్యుడు, ముష్టిబండ గ్రామపంచాయతీ కి రెండు( రెండు సర్పంచ్ కు, )ఒక వార్డ్ మెంబర్, నాచారం( సర్పంచ్) పట్వారి గూడెం గ్రామపంచాయతీకి ( సర్పంచ్) పెద్ద గొల్లగూడెం గ్రామపంచాయతీకి ( సర్పంచ్) రాచురపల్లి గ్రామపంచాయతీకి ( సర్పంచ్ లు రెండు ) అభ్యర్థులు నామినేషన్ లు దాఖలు చేశారు. ఈ క్రమంలోనే నేటి నుండి మరిన్ని నామినేషన్ లు దాఖలు అయ్యే అవకాశాలు అధికంగా ఉన్నాయి..






# క్రీడలు మానసిక, శారీరక దృఢత్వం కోసం తప్పనిసరి

- ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)**
క్రీడలు క్రీడాకారుల మానసిక, శారీరక దృఢత్వం కోసం తప్పనిసరి అని ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా వేదికగా జరుగుతున్న ప్రతిష్ఠాత్మక కోల్ ఇండియా స్థాయి కబడ్డీ పోటీల ఫైనల్ మ్యాచ్‌కు గుర్తింపు సంఘం ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆదివారం జరిగిన ఈ ఫైనల్ మ్యాచ్‌ను ఆయన తిలకించారు.ఈ సందర్భంగా వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ క్రీడలు క్రీడాకారుల మానసిక, శారీరక దృఢత్వం కోసం తప్పనిసరి అని అన్నారు. ప్రతి సంవత్సరం క్రీడల నిర్వహణ పట్ల కోల్ ఇండియా కంపెనీలు క్రీడా క్యాలెండర్‌తో ముందుకు రావడం హర్షణీయమన్నారు. గెలిచినా, ఓడినా స్పోర్ట్స్‌మెన్ స్పిరిట్ ఉంటే విజయం ఎప్పటికైనా సాధ్యమవుతుందని క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు.

**- క్రీడాకారులకు ప్రత్యేక సెలవులు మంజూరు చేయాలి**

అండర్‌గ్రౌండ్‌లో ఉద్యోగం కష్టంతో కూడుకున్న పని అని పేర్కొంటూ, క్రీడాకారులకు స్పోర్ట్స్ విషయంలో ఆట వరకు మాత్రమే రిలీఫ్ ఇవ్వడం వల్ల వారు రాణించే అవకాశాలు తక్కువగా ఉంటాయని ఆవేదన వ్యక్తం చేశారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు వారికి ప్రత్యేకంగా వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలని కోల్ ఇండియా, సింగరేణి యాజమాన్యాలను డిమాండ్ చేశారు.

**- గాయపడ్డ క్రీడాకారుడికి వేతనం చెల్లించడంలో ఆలస్యం వద్దు**

ఈ రోజు పోటీలో కబడ్డీ ఆడుతూ తీవ్రంగా గాయపడ్డ సింగరేణి టీం క్రీడాకారుడు కార్తీక్ ను తాను సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో పరామర్శించడం జరిగిందని సీతారామయ్య తెలిపారు. గాయపడ్డ క్రీడాకారులకు వేతనం ఇవ్వడంలో ఆలస్యం చేయకుండా, త్వరితగతిన వేతనాలు చెల్లించాలని ఆయన యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు.

**- స్పోర్ట్స్ సూపర్వైజర్లను వెంటనే నియమించాలి**

క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహించాలని సుమారు పదిహేను సంవత్సరాల క్రితం స్పోర్ట్స్ సూపర్వైజర్లను నియమించారని గుర్తు చేస్తూ, ఇప్పటికైనా స్పోర్ట్స్ సూపర్వైజర్లను నియమించి వారికి మౌలిక వసతులు కల్పించాలని కోరారు.అనంతరం హోరాహోరీగా జరిగిన ఈ పోటీలో విజేతగా నిలిచిన డబ్ల్యూసీఎల్ జట్టుకు, రన్నరప్‌గా నిలిచిన సింగరేణి జట్టుకు వాసిరెడ్డి సీతారామయ్య శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు కార్మిక సంఘం బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్, గట్టయ్య, క్రిస్టోఫర్, సుధాకర్, నరసింహారావు, హుమాయూన్, సందె బోయిన శ్రీనివాస్, మధుకృష్ణ, కమల్, ఏ.ఆర్.కె.ప్రసాద్, రాంబాబు, మండల రాజేశ్వరరావు, సాయిపవన్, తోట రాజు, మెంగన్ రవి, బన్ను వెంకటేశ్వర్లు, ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా ముగిసిన కోలిండియా స్థాయి పురుషుల కబడ్డీ పోటీలు

- క్రీడల్లో గెలుపోటములు సహజం
- సింగరేణి సీ అండ్ ఎండీ ఎన్.బలరామ్

**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)**
సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో 2025–26 ఆర్థిక సంవత్సరానికి ప్రొఫెసర్ జయ శంకర్ స్టేడియం, రుద్రంపూర్ నందు ఈ నెల 28 నుండి ప్రారంభమైన కోల్ ఇండియా స్థాయి పురుషుల కబడ్డీ పోటీలు ఆదివారం తో ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ హాజరై విజేత టిమ్ లకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ సందర్భముగా ఆయన 2025–26 ఆర్థిక సంవత్సరానికి సింగరేణి సంస్థ కోల్ ఇండియా స్థాయి పురుషుల కబడ్డీ విజయవంతంగా నిర్వహించుకోవటం చాలా సంతోషమన్నారు. గత మూడు రోజులుగా నిర్వహించిన పోటీల్లో 8 అనుబంధ సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న కబడ్డీ జట్టు క్రీడాకారులు పాల్గొన్న ఈ కబడ్డీ పోటీలలో క్రీడాకారులు అందరూ అద్భుతమైన క్రీడాస్ఫూర్తితో పాల్గొన్నారని, క్రీడలలో గెలుపు ఓటములు సహజం అని తెలిపారు. కోల్ ఇండియా అనుబంధ సంస్థలు క్రీడాకారులను ఎంతగానో పోత్సహిస్తూ దేశ వ్యాప్తముగా ఆటల పోటీలను నిర్వహిస్తూ క్రీడాకారులను ఎంతగానో ప్రోత్సహిస్తున్నదని, క్రీడలలో పాల్గొనటం వలన శరీరకముగా గానే కాకుండా మానసికంగా కూడా చాలా దృఢంగా ఉంటారని తెలుపుతూ పోటీలలో గెలుపొందిన డబల్యూ సిఎల్, సింగరేణి, ఎస్ఈసిఎల్ క్రీడాకారులను అభినందించారు. కబడ్డీ పోటీలలో డబల్యూసిఎల్ విజేతగా నిలువగా, సింగరేణి సంస్థ టీం మొ దటి రన్నర్ గా, ఎస్ఈసిఎల్ రెండవ రన్నర్ గా నిలిచిన టీంలకు ట్రోఫీలను అందజేసి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. పోరాడి ఓడిన జట్లు బాధపడకుండా, క్రీడా స్ఫూర్తితో మరింత పట్టుదలతో కృషి చేసి వచ్చే ఏడాది ట్రోఫీ ని గెలవాలని కోరారు. బహుమతుల ప్రధానం అనంతరం ఒలంపిక్ పతాకాన్ని అవనతం చేసి, కబడ్డీ పోటీల కార్యక్రమాన్ని ముగించారు. జనరల్ మేనేజర్ ఎం.షాలేంరాజు అధ్యక్షతన జరిగిన ఈ కబడ్డీ ఆటల పోటీలలో ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరామ్ తో పాటు డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ (ఈ &ఎం)ఎం. తిరుమలరావు, గుర్తింపు సంఘం (ఏఐటి యూసి) ప్రెసిడెంట్ వి.సీతారామయ్య, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్ టియూసి) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగ రాజన్, సిఎంఓఏఐ బిఈసి జాయింట్ సెక్రటరీ రాజ గోపాల్, కొత్తగూడెం ఏరియా సిఎంఓఏఐ ప్రెసిడెంట్ ఎం.వి.నరసింహా రావు, జిఎం(పర్స నల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, జిఎం ( ఫైనాన్స్) ఎం.సుబ్బారావు, ఎస్ఓ టు జిఎం జి.వి.కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణరాజు, ఏజీఎం(సివిల్) సిహెచ్.రామ కృష్ణ, డిజిఎం (పర్సనల్) లు జీ.వి.మోహన్ రావు, కేసా నారాయణరావు, వై.వి.ఎల్.వరప్రసాద్, బి.శివకేశవరావు, కొత్తగూడెం ఏరియా గుర్తింపు సంఘం(ఏఐ టియూసి) బ్రాంచ్ సెక్రటరీ వి.మల్లికార్జున రావు, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ ఎ.ఉపేంద్ర బాబు, అధికారులు, యూనియన్ నాయకులు, స్పోర్ట్స్ మేనేజర్ కే.సునీల్ కుమార్, సూపర్వైజర్ లు, పర్సనల్, ఎస్&పిసి, ఈ, ఎం, సివిల్ శాఖల సిబ్బంది, 8 బొగ్గు సంస్థల జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.





# సింగరేణి ప్రాంత యువతను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిలపడమే లక్ష్యం

- "చెమట చుక్కలకు తర్ఫీదు కార్యక్రమ ప్రారంభోత్సవంలో సీఎండీ ఎన్.బలరామ్
- కష్టపడితే ఉన్నత స్థానానికి చేరుకోవచ్చు
- క్లౌడ్ సీల్స్ సీఈవో పల్లె శ్రీనివాస్
- సింగరేణిలో మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సీఎండీ .

**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)**

సింగరేణి ప్రాంతంలో విద్యావంతులైన యువతీ యువకులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేలా తీర్చిదిద్దేందుకు సింగరేణి తరపున కృషి చేస్తున్నట్లు సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. ముఖ్యంగా దేశ, విదేశాల్లో విద్యా, ఉపాధి అవకాశాలపై అవగాహన, స్ఫూర్తిదాయకమైన వ్యక్తుల సందేశాల ద్వారా ఉన్నత లక్ష్యాలను ఎంచుకునేలా ప్రేరణ నింపేందుకు వీలుగా చెమట చుక్కలకు తర్ఫీదు పేరిట వినూత్న కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వివరించారు. ఆదివారం కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ ఆర్.సి.ఓ.ఎ క్లబ్ లో "చెమట చుక్కలకు తర్ఫీదు" పై అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. జాబ్ మేళాల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా ప్రతిభావంతులైన యువత వద్దకు విషయ నిపుణులను తీసుకొచ్చి అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో నిపుణులు, క్లౌడ్ సీల్స్ సంస్థ సీఈవో శనివాస◌్పల్లె మాట్లాడుతూ.. సింగరేణి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో వినూత్నమైనదన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మన సత్తా చాటేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయన్నారు. తాను సింగరేణి విశ్రాంత కార్మికుడి బిడ్డనే అని, ఇప్పుడు లండన్‌లోనూ కార్యకలాపాలు నిర్వహించే కంపెనీని నిర్వహిస్తున్నాని తెలిపారు. శ్రమ శక్తికి నైపుణ్యాలను జోడించడం ద్వారా లక్ష్యాలను చేరుకోవడం సాధ్యమవుతుందని స్ఫూర్తిదాయక సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టిన సింగరేణి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. విశిష్ట అతిథులుగా డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ (ఈ&ఎం) ఎం.తిరుమలరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘం, అధికారుల సంఘం నుంచి వాసిరెడ్డి సీతారామయ్య, త్యాగరాజన్, నర్సింహారావులు, జిఎం (పర్సనల్ ) జి.వి.కిరణ్ కుమార్, ఎస్.ఓటు జిఎం జీవి కోటిరెడ్డి, డిజిఎం (పర్సనల్) జీవి.మోహన్ రావు, డిజిఎం (ఐఈ)




ఎన్.యోహాన్, డిజిఎం (ఈ&ఎం) ఏరియా వర్క్ షాప్ జె.క్రిస్టఫర్, కార్పొరేట్ డి.జి.ఎం (పర్సనల్) బి.శివకేశవరావు, సీనియర్ పిఓ మజ్జి మురళి, ఫైనాన్స్ మేనేజర్ ఎం.రమేష్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బాపు కెసిఆర్ పదేళ్ల పాలన

- గ్రామాల రూపు మార్చిన అభివృద్ధి మన ప్రచార అస్త్రం!
- మాజీ మంత్రి వనమా

**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)**



కొత్తగూడెం నియోజకవర్గంలో పాల్వంచ, చుంచుపల్లి మండలాల్లో రెండో విడత నామినేషన్లు ప్రారంభమైన సందర్భంగా మాజీ మంత్రి, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు ఆదివారం నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతూ పలు సూచనలు చేశారు.పార్టీ అభ్యర్థులు నామినేషన్ పత్రాలు పూర్తిగా సిద్ధం చేసుకొని మొదటి రోజుల్లోనే దాఖలు చేయాలని, రిటర్నింగ్ ఆఫీసర్ వద్ద పార్టీ ప్రతినిధి తప్పని సరిగా ఉండాలని సూచించారు. ఎక్కడైనా ఎక్కువ మంది అభ్యర్థులు పోటీలో ఉంటే అందరూ బిఆర్ఎస్ నాయకులు కలిసి కూర్చొని అభ్యర్థినీ ఎంచుకోవాలని, గత పదేళ్లలో బాపు కెసిఆర్ నాయకత్వంలో గ్రామాల్లో మౌలిక వసతులు, శుద్ధి నీరు, రైతు–వెల్ఫేర్, విద్య–ఆరోగ్య రంగాల్లో జరిగిన అభివృద్ధి ప్రజల ముందే ఉందని తెలిపారు.ప్రతి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలవాలని,అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ పిలుపునిచ్చారు."పది సంవత్సరాలలో మారిన గ్రామం మీ ముందే ఉంది... ఈ మార్పు కొనసాగేది బీఆర్ఎస్ తోనే అని పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తలు ఏకమై ప్రతి అభ్యర్థి విజయం సాధించేలా కృషి చేయాలని వనమా కోరారు.





# ఘనంగా ముగిసిన కోలిండియా స్థాయి పురుషుల కబడ్డీ పోటీలు

- క్రీడల్లో గెలుపోటములు సహజం
- సింగరేణి సీ అండ్ ఎండీ ఎన్.బలరామ్

**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)**

సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో 2025–26 ఆర్థిక సంవత్సరానికి ప్రొఫెసర్ జయ శంకర్ స్టేడియం, రుద్రంపూర్ నందు ఈ నెల 28 నుండి ప్రారంభమైన కోల్ ఇండియా స్థాయి పురుషుల కబడ్డీ పోటీలు ఆదివారం తో ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ హాజరై విజేత టిమ్ లకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ సంధర్భముగా ఆయన 2025–26 ఆర్థిక సంవత్సరానికి సింగరేణి సంస్థ కోల్ ఇండియా స్థాయి పురుషుల కబడ్డీ విజయవంతంగా నిర్వహించుకోవటం చాలా సంతోషమన్నారు. గత మూడు రోజులుగా నిర్వహించిన పోటీలలో 8 అనుబంధ సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న కబడ్డీ జట్టు క్రీడాకారులు పాల్గొన్న ఈ కబడ్డీ పోటీలలో క్రీడాకారులు అందరూ అద్భుతమైన క్రీడా స్ఫూర్తితో పాల్గొన్నారని, క్రీడలలో గెలుపు ఓటములు సహజం అని తెలిపారు. కోల్ ఇండియా అనుబంధ సంస్థలు క్రీడకారులను ఎంతగానో పోత్సహిస్తూ దేశ వ్యాప్తముగా ఆటల పోటీలను నిర్వహిస్తూ క్రీడాకారులను ఎంతగానో ప్రోత్సహిస్తున్నదని, క్రీడలలో పాల్గొనటం వలన శరీరకముగా గానే కాకుండా మానసికంగా కూడా చాలా దృఢంగా ఉంటారని తెలుపుతూ పోటీలలో గెలుపొందిన డబల్యూసిఎల్, సింగరేణి, ఎస్ఈసిఎల్ క్రీడాకారులను అభినందించారు. కబడ్డీ పోటీలలో డబల్యూసిఎల్ విజేతగా నిలువగా, సింగరేణి సంస్థ టీం మొదటి రన్నర్ గా, ఎస్ఈసింఎల్ రెండవ రన్నర్ గా నిలిచిన టీంలకు ట్రోఫీలను అందజేసి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. పోరాడి ఓడిన జట్లు భాధపడకుండా, క్రీడా స్ఫూర్తితో మరింత పట్టుదలతో కృషి చేసి వచ్చే ఏడాది ట్రోఫీ ని గెలవాలని కోరారు. బహుమతుల ప్రధానం అనంతరం ఒలంపిక్ పతాకాన్ని అవనతం చేసి, కబడ్డీ పోటీల కార్యక్రమాన్ని ముగించారు. జనరల్ మేనేజర్ ఎం.షాలేంరాజు అధ్యక్షతన జరిగిన ఈ కబడ్డీ ఆటల పోటీలలో ఛైర్మన్ & మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ తో పాటు డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ (ఈ&ఎం)ఎం. తిరుమలరావు, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) ప్రెసిడెంట్ వి.సీతారామయ్య, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్‌టియూసి) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్, సిఎంఓఏఐ బిఈసి జాయింట్ సెక్రటరీ రాజగోపాల్, కొత్తగూడెం ఏరియా సిఎంఓఏఐ ప్రెసిడెంట్ ఎం.వి.నరసింహారావు, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, జిఎం ( ఫైనాన్స్) ఎం.సుబ్బారావు, ఎస్ఓ టు జిఎం జి.వి.కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణరాజు, ఏజీఎం(సివిల్) సిహెచ్.రామ కృష్ణ, డిజిఎం (పర్సనల్) లు జీ.వి.మోహన్ రావు, కేసా నారాయణరావు, వై.వి.ఎల్.వరప్రసాద్, బి.శివకేశవరావు, కొత్తగూడెం ఏరియా గుర్తింపు సంఘం(ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ వి.మల్లికార్జునరావు, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ ఎ.ఉపేంద్ర బాబు, అధికారులు, యూనియన్ నాయకులు, స్పోర్ట్స్ మేనేజర్ కే.సునీల్ కుమార్, సూపర్వైజర్ లు, పర్సనల్, ఎస్&పిసి, ఈ, ఎం, సివిల్ శాఖల సిబ్బంధి, 8 బొగ్గు సంస్థల జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.